ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, ఫిబ్రవరి 19, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- I నంబరు --4

శక సంవత్సరము - 1928, మాఘం - 30

## MONDAY, THE 19th FEBRUARY, 2007

### 12 L.A. IX S. VOL-- I No. - 4

**30 - Magh, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : నాల్గవ రోజు )
**సోమవారము, ఫిబ్రవరి 19, 2007**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)(అనుబంధము -2)
3. జీరో అవర్
4. అర్జీ సమర్పణ
5. 2007-2008 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

&&&&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received today viz.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding non-execution of irrigation projects depending upon their priority with adequate budget allocation is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao and others regarding allocation of adequate budget for creation of supernumerary posts for implementation of G.O.Ms.No.610 is disallowed.

3. Adjournment Motion given notice of by Sri N.Narasimhaiah and others regarding non-execution of irrigation projects depending upon their priority with adequate budget allocation is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding acute scarcity of drinking water in the state and remedial measures to be taken-up during the ensuing summer is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy and another regarding problems faced by the farmers due to lack of remunerative price for their agricultural produce is disallowed and the last

6. Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding establishment of Supreme Court Bench at Hyderabad and a sub-court at Metpally is also disallowed.

( ఈ దశలో తెలుగుదేశం, తెరాస, సిపిఐఎమ్, సిపిఐ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు.)

డా.ఎన్ జనార్థన్ రెడ్డి (నాగర్ కర్నూలు)ః స్పీకర్ గారూ, ముఖ్యమంత్రిగారు గతంలో దుమ్ముగూడెం, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టులు చేపడతామన్నారు. కాని వాటికి ఇప్పటివరకు కూడా బడ్జెట్ అలోకేషన్స్ లేవు. పులివెందుల ప్రాజెక్టుకు మాత్రం వేల కోట్ల రూపాయలు కేటాయించి నిర్మాణం పనులు చేస్తున్నారు. ఇదేం న్యాయం సార్? ........

మిస్టర్ స్పీకర్ః మీకు తెలుసు. ఈ రోజు బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంది. బడ్జెట్‌లో మీరు లేవనెత్తిన అనేక అంశాలన్నీ కవర్ అవుతాయి. ఒకవేళ కవర్ కాలేదని మీరు భావిస్తే బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం మీకు ఉంది. ఆ తరువాత గవర్నమెంట్ రిప్లై ఉంటుంది. ఇరిగేషన్ ప్రాజెక్టులపైన, మిగతా అంశాలపైన ఈ రోజే బడ్జెట్ ప్రజెంటేషన్ ఉంది. కాబట్టి మీరంతా ఇంకొక మూడు, నాలుగు గంటలు ఓపికతో మిగతా అజెండా పూర్తి చేసుకుంటే..... అ తరువాత బడ్జెట్ ప్రజెంటేషన్ వినండి. బడ్జెట్ ప్రెజెంటేషన్ అయిన తరువాత బడ్జెట్‌పై ప్రసంగాన్ని మళ్లీ మీరే మొదలుపెడతారు జనార్థన్ రెడ్డి గారూ...... బడ్జెట్ ప్రసంగం మీరే మొదలుపెడతారు కాబట్టి దానిపై ముందుగా మాట్లాడే అవకాశం మీకే ఉంటుంది. అప్పుడు దానిని ఉపయోగించుకోండి.........

డా.జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః 610 జిఒను అమలు చేస్తామన్న ప్రభుత్వం స్థానికేతరులను రేపు వారి ప్రాంతాలకు పంపించేందుకు మరియు సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేయటానికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించలేదు సార్ 610 జిఒ అమలు ఒక బూటకమే సార్ బడ్జెట్ కేటాయింపులు లేకపోతే 610 జిఒ అమలు బోగసే సార్

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః ఒకవైపు దుమ్ముగూడెం ప్రాణహిత లాంటి ప్రాజెక్టులు చేపడతామంటున్నారు . కాని బడ్జెట్ కేటాయింపులు మాత్రం లేవు. మరి ఎట్లా చేపడతారు సార్ ఆ ప్రాజెక్టులు ?

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః వేసవి రాకముందే మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది సార్. మంచినీటి సమస్య పరిష్కారం కోసం బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్)ః పసుపు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి సార్. మీ నిజామాబాద్ జిల్లాలోనే ఎక్కువ మంది పసుపు రైతులున్నారు. వాళ్లకి గిట్టుబా ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది సార్......

మిస్టర్ స్పీకర్ః జనార్ధన్ రెడ్డి గారూ, విజయరామారావు గారూ, నర్సింహయ్య గారూ, కిషన్ రెడ్డి గారూ. ఈ రోజే కదా బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉన్నది. బడ్జెట్‌లో ఏముందో తెలియాలంటే మూడు గంటలు ఓపికపట్టండి. మినిస్టర్ గారు చెబుతారు బడ్జెట్‌లో ఏముందో.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించి వెంటనేపూర్తి చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కేటాయింపులే లేకపోతే ఎలా పూర్తి చేస్తారు సార్...... ? కనీసం ఈ బడ్జెట్‌లోనైనా కేటాయింపులు చేస్తామని అస్యూరెన్స్ ఇవ్వమని చెప్పండి సార్ ఈ ప్రభుత్వానికి......

డా. జి.విజయరామారావుః 610 జి.ఒ.. అమలు పట్ల చిత్తశుద్ధి లేదు సార్ ఈ ప్రభుత్వానికి.....

మిస్టర్ స్పీకర్ః వినండి జనార్ధన్‌రెడ్డి గారూ..... బడ్జెట్ ప్రెజెంటేషన్ అయిన తరువాత ముందుగా మీరే మాట్లాడతారు. You will be the first one who initiate the discussion on Budget. ఇందులో అస్యూరెన్స్ ఏముంటుందండీ..... ఈరోజే బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు అస్యూరెన్స్ ఏమిటి? బడ్జెట్ ప్రజెంటేషన్ అయినాక దానిపై చర్చకు మొదట మీరే ఇనీషియేషన్ చేస్తారు. మళ్లీ మీరే వైండింగ్ అప్ చేస్తారు. You have all the time available with you.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అవునండీ ..... దానిపైన మాట్లడటానికి మీకే ముందు అవకాశమొస్తుంది. అప్పుడు మీ వివరణ ఇవ్వండి. మీరు చెప్పదలచుకుంది బడ్జెట్‌పై మాట్లాడే సమయంలో చెప్పండి.

డా. జి.విజయరామారావుః 610 జిఒ అమలుపై ఈ ప్రభుత్వానికి చిత్తుశుద్ధి లేదు సార్ .....

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలి సార్ .....

శ్రీ చాడా వెంకట రెడ్డిః సార్, రాష్ట్రంలో వేసవి రాకముందే మంచినీటి సమస్య తీవ్రరూపం దాలుస్తున్నది. దానిపై వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలి సార్ .....

శ్రీ జి. కిషన్ రెడ్డిః పసుపు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన అవసరమున్నది సార్ .....

మిస్టర్ స్పీకర్ః మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఒక్కొక్క అంశంపైన ఉన్నాయి. ఆ అన్ని అంశాలపై మినిస్టర్ గారు బడ్జెట్ లో మాట్లాడతారు. ఆ తరువాత రేపటి నుండి బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం మీ అందరికీ వస్తుంది. అప్పుడు ఏమైనా అభ్యంతరాలు కాని, సలహాలు కాని, సూచనలు కాని ఇచ్చే అవకాశం మీకుంటుంది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. ఇప్పుడు ప్రశ్నోత్తరాలు పూర్తి చేసుకుందాము. Yes, now we are going into the Question Hour........ We will take up the Question Hour...... Now, Question No.7029......... Minister for Tourism , Sugar and Major Industries.......

(Interruptions)

ఇది క్వశ్చన్ అవర్ అండీ....... మీరు బడ్జెట్‌లో మాట్లాడే అవకాశం వస్తుంది............

(Interruptions)

Now, my appeal to all the Hon'ble Members....... మీరు దయచేసి కూర్చోండి..... ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఇప్పుడు బడ్జెట్ ప్రజెంటేషన్ ఉంది. మళ్లీ రేపు ప్రొద్దున బడ్జెట్ ప్రసంగం పై మీరే మాట్లాడతారు కదా!

ఉ.8.40

శ్రీ చాడా వెంకటరెడ్డి : కరవు ప్రాంతాలలో తాగునీటి సమస్య తీవ్రంగా వుంది. ప్రభుత్వ విధానమే మిటో ప్రకటించాలి.

MR. SPEAKER : Now, we are going to Question Hour.

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి నీటిపారుదల ప్రాజెక్టుల కేటాయింపుల గురించి ప్రభుత్వం చెప్పాలని గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు. )

మిస్టర్ స్పీకర్ : Minimum Parliamentary decorum పాటించాలి కదా ! This is not proper. ఈ రోజే బడ్జెటు ప్రజెంటేషన్ ఉంది. బడ్జెటు ప్రవేశపెట్టబోతుంటే నిధులు ఎంత కేటాయించారు, ఇంత కేటా యించండంటూ మీరు ఇక్కడకి రావడమేమిటి? బడ్జెటు ప్రజెంటేషన్ అయిపోయిన తర్వాత మీకు ఏవైనా అభ్యంతరాలుంటే మాట్లాడాలి గాని ........ I am sorry, this is not the way, what is this ? ఫలానా దానిపై నిధులు కేటాయిస్తారా లేదా అంటే ఇప్పుడే ఎలా చెబుతూరు? You have to be responsible Members. This is not proper. వారు బడ్జెట్ ప్రజెంట్ చేసిన తర్వాత ఏవైనా అభ్యంతరాలుంటే అప్పుడు మాట్లాడండి. ఆర్థిక మంత్రిగారు సభకు బడ్జెటే ప్రజెంటు చేయలేదు, వారిని ప్రజెంట్ చేయనీయండి. బడ్జెటు ప్రజెంటు చేయకముందే దీనికింత కేటాయించండి, దానికింత కేటాయించండని అంటే ఎలా? వారు బడ్జెటు ప్రజెంటు చేస్తారు, చూడండి. రెండు గంటలు ఓపిక పట్టండి, I am sorry, this is not good. ఈ రోజు

బడ్జెటు ప్రజెంటేషన్ ఉందని చెప్పినా కూడా ఈవిధంగా రావడమన్నది మంచిది కాదు. కనీసం మీరు బడ్జెటు sanctity అయినా కాపాడాలి కదా ! What is this ?

(ఈ దశలో ప్రభుత్వం సమగ్ర జల విధానం ప్రకటించాలంటూ సిపిఎం సభ్యులు వెల్‌లోకి వచ్చారు. )

MR. SPEAKER : The House is adjourned for fifteen minutes.

**(The House then adjourned at 8.41 a.m. for 15 minutes.)**

*****************

## విరామానంతరం సభ తిరిగి ఉ.8.58 గంటలకు ప్రారంభమైంది.
## (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్: క్వ. నెం .7029 మినిస్టర్ ఫర్ టూరిజమ్, షుగర్ అండ్ మేజర్ ఇండస్ట్రీస్.

డా.జి. విజయరామారావు: అధ్యక్షా, 610 జి.ఒ. అమలుకు నోచుకోవడం లేదు. స్థానికేతరులు ఎక్కువగా ఉన్నారు. 610 జి.ఒ. అమలు చేయడంలో విఫలం అయ్యారు. .......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు , ఈ రోజు బడ్జెట్ ఉంది. దాని తరువాత మీ అవకాశాన్ని ఉపయోగించుకోండి. బడ్జెట్ తరువాత రెండవ ప్రసంగం ఉంటుంది. మీపార్టీకి అవకాశం వస్తుంది. అప్పుడు మీ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

ఉ.9.00

విజయరామారావు గారూ, మీకు తెలుసు. ఈ రోజు బడ్జెట్ వుంది. బడ్జెట్ తరువాత ప్రసంగము వుంటుంది. మీ పార్టీకి వున్న అవకాశాన్ని దయచేసి ఉపయోగించండి.

డా. జి. విజయరామారావు : బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం వల్ల 610 జీ.వో. ఏ మాత్రం అమలు కావడం లేదు. స్థానికేతర ఉద్యోగస్తులను ఇతర జిల్లాలకు పంపేందుకు ఆర్థికశాఖ అనుమతించలేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు బడ్జెట్ ప్రెజెంటేషన్ వుంటుంది. బడ్జెట్ ప్రెజెంటేషన్ తరువాత ఒక్కొక్క పార్టీకి అవకాశాలు వస్తాయి. ఆ మాట్లాడే సమయంలో బడ్జెట్ కేటాయింపుల దానిలో రెలివన్స్ వుంటే మీరు మాట్లాడండి. Yes, now that is enough. I am sorry. ఇప్పుడు ఒక్కటి వినాలి. Vijaya Rama Rao garu, let me once again మీరు వినండి ఒక్క నిమిషం. I am trying to enlighten you on a few things. మీరు దయచేసి వినండి. మీకు తెలుసు ఈ రోజు ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ అనేది ఇమ్మేడియేట్ ఇంపార్టెన్స్ వుండి, వేరే మార్గాలు లేవు మాట్లాడడానికి అనుకున్నప్పుడు, మిగతా ఎజెండాను పక్కనబెట్టి ఇది మాట్లాడడం అనేది ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ప్రధాన ఉద్దేశ్యము. ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం వారు బడ్జెట్ ప్రెజెంటేషన్ చేస్తున్నారు. బడ్జెట్ ప్రెజెంటేషన్‌లో మీరు లేవనెత్తిన అనేక అంశాలు దీనిలో కవర్ అవుతాయి. బడ్జెట్ ఈ రోజున ప్రెజెంట్ అయితే, రేపు మరలా సభ స్టార్ట్ అయిన తరువాత బడ్జెట్ పైన ప్రసంగాలు వుంటాయి. దానిలో మీకు మాట్లాడడానికి అవకాశాలు వుంటాయి. మీ సలహాలు, సూచనలు, అభ్యంతరాలు ఏమైనా వుంటే ఆ అవకాశాన్ని మీరు వాడుకోవాలి. ఎడ్జెర్న్‌మెంట్ మోషన్‌లో మీరు ఒకసారి ఇచ్చారు. నేను చదివి వినిపించాను ఏ పార్టీ ఏ ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారనేది So, you are on record. Now to justify your Adjournment Motion, you will be given an opportunity. ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించి దానిలో మీ అభ్యంతరాలు, సలహాలు వుంటే ఇవ్వండి గాని first hour is question hour. దీనిలో ఎడ్జెర్న్‌మెంట్ మోషన్‌లో ప్రొటెస్ట్ అనేది వుండదు. ఇటువంటి సాంప్రదాయాలు లేవు. You are a senior Member. You are aware of all this. Kindly understand. Let the House transact its

listed Business. ఈ రోజు ఎజెండాను మీరందరూ కూర్చొని నిర్ణయించారు. దాని ప్రకారం అవుతుంది. I am sorry. బడ్జెట్‌లో, బడ్జెట్ ప్రసంగములో ..........

( తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభ్యులు డా. జి. విజయరామారావు గారి నుండి అంతరాయం )

విజయరామారావు గారూ, మీరు ఒక సీనియర్ శాసన సభ్యులు, మీరు అర్థం చేసుకోవాలి. మీరు మాట్లాడడానికి అవకాశాలు వున్నప్పుడు .......

( అంతరాయం )

బడ్జెట్‌పై మీరు ఎప్పుడు అయితే మాట్లాడతారో, మీరు ఏమి చెప్పాలనుకున్నారో అప్పుడు చెప్పండి, not now. మొదటి ప్రశ్న మీదే వుంది. క్వొశ్చన్ అవర్‌లో మాకు అవకాశాలు రావని అంటున్నారు. మొదటి ప్రశ్న మీ పార్టీదే లిస్ట్ చేశాను. మీ పార్టీకే అవకాశం రాకుండా చూసుకుంటే ఎట్లా మీరు? Now, it is your question only. Kindly cooperate. Minister for Tourism, Sugar and Major Industries. Question No.7029.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో పారిశ్రామిక సంస్థలకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం.31 (7029)

సర్వశ్రీ జి. విజయరామారావు, టి. పద్మారావు (సికింద్రాబాద్), కొమ్మూరి ప్రతాప్ రెడ్డి (చేర్యాల), ఎం. పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట), ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్), కె. నగేష్ (ఆలేరు), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట) ఇ. రాజేందర్ (కమలాపూర్), టి. హరీష్ రావు(సిద్దిపేట) – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రంగారెడ్డి, మెదక్ జిల్లాలలోని పరిశ్రమల కోసం వివిధ వ్యక్తుల నుండి సేకరించి, కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత?

(ఆ) సేకరణ, విక్రయ ధరలలో తీవ్రమైన వ్యత్యాసం వున్న విషయం వాస్తవమేనా?

(ఇ) స్థానిక ఎస్.సి., ఎస్.టి., ఇతర బలహీన వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను కేటాయింపుకు పరిశీలించడం జరుగుతుందా?

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు (డా.జె. గీతారెడ్డి):**

(అ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము – 1)

(ఆ) లేదండీ.

(ఇ) అవునండీ.

(ఈ) ఎపిఐఐసి కేటాయిపు నిబంధనలననుసరించి, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యతను ఇచ్చి, భూమి ధరలో 10 శాతం చొప్పున ధరావతు సొమ్ము

డిపాజిటు చెల్లింపు నుండి వారిని మినహాయించడమయింది. అంతేకాకుండా, ఎస్సి, ఎస్టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు భూమి ధరలో 10 శాతం రిబేటును అనుమతించడమయింది.

డా. జి. విజయరామారావు : స్పీకర్ సర్, మంత్రిగారి సమాధానంలో వారు ఇచ్చిన సమాచారం పుర్తి స్థాయిలో అసంతృప్తిగా వుంది. రంగారెడ్డి, మెదక్ రెండు జిల్లాలలో పరిశ్రమల కోసం వివిధ వ్యక్తుల నుండి సేకరించిన భూముల వివరాలు, సమాధానంలో, ఇచ్చిన సమాచారంలో అసైన్డ్ భూములు ఎన్ని? పట్టా భూములలో అసైన్డ్ భూమి వుందా? లావణీ పట్టాలు ప్రభుత్వ భూములలో కలిపి చేపడుతున్నారా? ఇందులో ఎస్సి., ఎస్టి., బలహీన వర్గాలకు సంబంధించిన లావణీ పట్టాలు, అసైన్డ్ భూములను కూడా కలిపి సమాధానంలో చెప్పారా? ఇచ్చిన సమాచారంలో సర్, ఇప్పటి వరకు సేకరించిన అనేక వేల ఎకరాల భూమి వివరాలు సమాధానంలో స్పష్టంగా స్పందించడం లేదు. మెదక్ జిల్లాలోని అనేక మండలాలలో సేకరణకు గురైన భూముల వివరాలు కూడా సమాధానంలో పొందుపరచలేదు. సర్, మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలంలోని కత్రాపూర్ గ్రామంలో ఎస్సి., ఎస్టి.,లకు సంబంధించిన దాదాపు 80 ఎకరాల భూమి సేకరణ జరిగింది. వారికి నష్టపరిహారం నామమాత్రంగా, అనధికారంగా ఇచ్చి భూములను ఆధీనంలోకి తీసుకున్నారు. అట్లాగే తెల్లాపూర్ దళితులకు చెందిన 400 ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం సేకరించింది. వారికి నష్టపరిహారం ఇవ్వలేదు. అదే విధంగా గజ్వేల్‌లో, కాళ్లకల్లులో, ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సేకరించినది ప్రభుత్వ ప్రాసెస్‌లో వుంది. వారికి ఇచ్చిన నష్టపరిహారం నామమాత్రంగా వుంది. పటాన్‌చెరువులో గాని, తూప్రాన్‌లో గాని, రంగారెడ్డి జిల్లాలో గాని సేకరించిన సందర్భముగా ఇచ్చిన ధర ఎంత అనేది చూపెట్టలేదు. పారిశ్రామికవేత్తల నుండి సేకరించిన ఎకరా భూమికి ఏ రేటు చెప్పారు? ఎవరికి అమ్మారు? ఏధర చొప్పున వారి దగ్గర సేకరించారు అనే వివరాలు కూడా ఇందులో లేవు. తరువాత ఇందిరమ్మ పేరు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏ కార్యక్రమం కూడా ఇంప్లిమెంట్ అవడం లేదు. ఇందిరమ్మ ప్రధాన మంత్రిగా వున్నప్పుడు దళితులకు, పేద వర్గాలకు రాష్ట్ర వ్యాప్తముగా పంపిణీ జరిగిన, పేదలకు ఇచ్చిన భూమిని బలవంతముగా ఈ రోజున ప్రభుత్వం పరిశ్రమల పేరు మీద ఎస్సి., ఎస్టి.,ల నుండి బి.సి.,ల నుండి బలవంతముగా సేకరిస్తుంది. వారు 50, 100 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నారు. బోర్లు వేసుకున్నారు. పంటలున్నాయి. మరి వారికి సరైన నష్టపరిహారం ఇవ్వకుండా, వారికి వేరే విధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపెట్టకుండా వుంది. తెల్లాపూర్‌లో, రామచంద్రాపూర్‌లో, తూప్రాన్‌లో అనేక రైతుల నుండి సేకరించిన భూముల వివరాలను ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు. తరువాత 'డి' ఆన్సర్‌లో మంత్రిగారు ఏమి చెబుతున్నారు. అంటే ఎస్సి., ఎస్టి., ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిబంధనల ప్రకారం ఇచ్చే అవకాశం వుందని ఆ నార్మ్స్‌లో చెబుతున్నారు. పరిశ్రమల కొరకు రంగారెడ్డి జిల్లాలో, మెదక్ జిల్లాలో వేల ఎకరాల భూమిని సేకరించింది. కేటాయింపులు అయినవి. అందులో ఎంతమంది దళితులు, బిసి.,లు వున్నారు? ఎవరికి ఇచ్చారు? మీరు దళితుల నుండి సేకరించిన భూమిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇవ్వడంలో ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపెట్టింది. ఇప్పుడు మీరు సేకరించిన సందర్భముగా వున్నటువంటి శ్రద్ధ పారిశ్రామిక వేత్తలకు అందులో బలహీన వర్గాలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలకు ఎక్కడా కూడా కేటాయింపులు జరగలేదు. ఇందులో ప్రధానంగా ఎస్సి., ఎస్టి.,లకు వ్యవసాయం చేసుకుంటున్న దళితులు, బలహీన వర్గాలకు సంబందించిన భూములు వున్నాయి. వ్యవసాయం చేస్తున్న భూములను సేకరించకుండా పక్క ప్రాంతములో, పక్కనే ఆనుకున్నటువంటి అనేక వేల ఎకరాల పడావ్ భూములను, ప్రైవేటు భూములను సేకరించడంలో ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వుంది. ఒకవేళ ప్రభుత్వ పడావ్ భూములు, భూస్వాముల భూములు లభ్యం కాకపోతే ఈ దళితుల భూములను

సేకరించవచ్చు. ముందుగా దళితుల పైన, ప్రభుత్వ అధికార యంత్రాగం వారి వెంటబడి, వేటాడి భూములను సేకరించడంలో దళితులకు .....

( అంతరాయం )

MR. SPEAKER : Now you have made your point. Let the Minister reply.

డా. జి.విజయరామారావు:ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోవాల్సిన అవసరమున్నదని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఉ.9.10

డా.జె.గీతారెడ్డి :The extent of land procured and allocated to various individuals for Industrial Houses in Ranga Reddy and Medak Districts; ఎస్సీలకు ఎక్కడ ఎంత ఇచ్చారు అని అడిగారు. అయితే ప్రొక్యూర్‌మెంట్ అండ్ అలోకేషన్‌కు సంబంధించి మేయిన్ క్వశ్చన్‌లో అడగలేదు. అయినా ఆ డిటేల్స్ టేబుల్ మీద ప్లేస్ చేయడమయింది. Disparity గురించి చెప్పారు. It is a fact that there has been a severe disparity. Disparity గురించి వారు పడే ఆవేదనకు నేను జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాను. ల్యాండ్ తీసుకుంటే, land is always taken up by whatever the Collector takes a decision on the assigned land. So, there is a filing of requisition for private lands. ముందుగా DN & DA వస్తుంది, నోటిఫికేషన్ జారీ చేయడమవుతుంది, అవార్డు ఎంక్వయిరీ ఉంటుంది, ఆ తర్వాత consent award పాస్ చేసి, compensation ఇవ్వడం జరుగుతుంది. వారు చెప్పినట్లుగా ఎక్కడా ఫోర్స్ చేసి ల్యాండ్ తీసుకోవడం లేదు. We go ahead with the fixing of the land rate. కాబట్టి వారు అడిగిన దాంట్లో the extent of land procured and allocated అనే దానికి జవాబు వచ్చేసినట్లే.

(Interruption)

I hope they will give me some time and listen to what I have to say. అయితే disparity గురించి చెపుతున్నారు. Disparity గురించి చెప్పవలసి వస్తే, ల్యాండ్ తీసుకున్నాక, దానిని డెవలప్ చేయడానికి అనేక processes ఉంటాయి. ల్యాండ్ డెవలప్ చేయాలంటే, according to the policy, మేము అక్కడ వాటర్ ఇవ్వాలి. పవర్ ఇవ్వాలి. అలాగే అన్ని విధాల మౌలిక సదుపాయాలు ఇస్తే కాని డెవలప్ కాదు. మీకు నేను ఒక ఎంగ్జాంపుల్ చెపుతాను. షామీర్‌పేట్‌లో బయో టెక్నాలజీ పార్కు ఉంది. దానికి హైదరాబాద్ నుండి వాటర్ పైప్ లైన్ వేయడానికి రూ.30 కోట్లు అయింది. ఇప్పుడు మూడవ ఫేజ్ వచ్చేసరికి ఇంకొక రూ.6 కోట్లు అంటే మొత్తం రూ.36 కోట్లను కేవలం వాటర్ కోసమే ఖర్చు చేయవలసి వచ్చింది. These are as per the policy of the Industries department and as per the policy of the Government. ఇవన్నీ చూసిన తర్వాత కొంచెం disparity తప్పకుండా వస్తుంది. కల్లాపూర్ వంటి కొన్ని ప్రదేశాల్లోని ల్యాండ్స్ గురించి వారు మెన్షన్ చేశారు. ఎక్కడైనా సరే, అసైనీస్, ఎక్కడయితే ఎన్‌క్రోచర్స్ ఉంటారో, వారికి తప్పనిసరిగా డబ్బులు పే చేయడం జరగుతుంది. ఎక్స్‌గ్రేషియా పే చేయడం జరుగుతుంది. అక్కడకు పోయి రాజకీయ నాయకులు మాట్లాడుతారు, డిస్ట్రిక్ట్ కలెక్టరు మాట్లాడుతారు, జాయింట్ కలెక్టర మాట్లాడుతారు. అక్కడి వారు ఒప్పుకున్న తరువాతే ల్యాండ్స్ తీసుకోవడం జరుగుతోంది. నా నియోజకవర్గంలోని ముప్పిరెడ్డిపల్లి, పోచారం, జీడిపల్లి గ్రామాల ప్రజలతో కలెక్టరు మాట్లాడిన తరువాతే we have come to a deal. ఇంకా ఆ ప్యాకేజ్‌కు సంబంధించిన జి.ఓ. రాలేదు. స్థానికులంతా చాలా సంతోషం వ్యక్తం చేస్తూ నాకు లెటర్స్ వ్రాస్తున్నారు, go

ahead with the development అని. ఎందుకంటే టి.ఆర్.ఎస్. వంటి వాళ్లు మా గ్రామాలు డెవలప్ కాకుండా అడ్డుకుంటున్నారు అని చెపుతున్నారు. అంతే కాకుండా there is a list of weaker sections. ఆ లిస్టు నేను చదువుతాను. గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం వాళ్లకు మేము ఇందులో చెప్పడం జరిగింది. 10 శాతం ఇ.ఎమ్.డి. మేము ఇన్షీయల్‌గా ఛార్జ్ చేయమని, తరువాత further rebate of 10% of the land cost is allowed to the SC/ST. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ entrepreneurs ముందుకు వస్తే, ప్రయార్టీ బేసిస్‌లో వారికి ఇస్తామని కూడా చెప్పాము. విజయరామారావుగారు కూడా ఎస్టీ వర్గానికి చెందిన నాయకులే. వారి దగ్గరకు ఎవరైన ఎస్సీ, ఎస్టీ, వీకర్ సెక్షన్స్ entrepreneurs వచ్చి మేము పెట్టుబడులు పెడతామంటే, వారిని మా దగ్గరకు పంపించండి, తప్పకుండా వారికి ప్రయార్టీ బేసిస్ మీద మేము సహకారం చేస్తామని చెపుతున్నాను. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ........

(శ్రీ ఎ.గోవింద నాయక్ దగ్గర నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నాయక్‌గారూ, ఎందుకు తొందర పడుతున్నారు? Let the Minister complete.

డా.జె. గీతారెడ్డి : నాయక్‌గారూ ఎందుకు తొందరపడుతున్నారు? మీరు పెద్ద మనుష్యులు. గత 5 సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ entrepreneurs కు ఇచ్చిన భూములు వివరాలు ఇచ్చాను. కాని అధ్యక్షా, ఇక్కడ వారు వేసిన ప్రశ్నను మీరు ఒకసారి చూడండి. ఎంత ప్రొక్యూర్ చేశారు, ఎంత అలొకేట్ చేశారని అడిగారు కాని, ఎప్పటి నుండి ఇచ్చారు అని స్పెసిఫిక్‌గా సంవత్సరం గురించి కూడా వారు అడగలేదు. What am I to do Sir? 1974 నుండి ఇవ్వడం జరిగింది. గత అయిదు సంవత్సరాల నుండి ఇచ్చిన ఫిగర్స్ ఇచ్చాను. కనీసం ఆ విధంగా కూడా వారు అడగలేదు. It is a very broad based question. It is very difficult to answer when they are not specific about the number of years they want the answers for.

గత అయిదు సంవత్సరాల వివరాలు చెపుతాను. S.C. entrepreneurs 40, S.T. entrepreneurs 10, Minority entrepreneurs 758, women entrepreneurs, weaker sections అన్ని కలుపుకుంటే 52 ఇవ్వడం జరిగింది. ఈ వర్గాలన్నింటికి కలిపి ఇచ్చింది 57.31 శాతం. అంటే అన్ని వర్గాలకు కలుపుకుని టోటల్ ల్యాండ్ 440 ఎకరాలు ఇస్తే, అందులో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, వుమెన్ వర్గాలకు 57% has been given to these people. టోటల్‌గా ఈ అయిదు సంవత్సరాల్లో అన్ని జనరల్ క్యాటగిరీస్ కలుపుకుంటే 860 is for SC, ST and Minority entrepreneurs. ఇంకా మనం figure wise పెంచాలి. నిజంగానే నేను ఒక ఎస్సీ మంత్రిగా కోరుకుంటున్నాను. మా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఇంకా ముందుకు రావాలి. అందుకు రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం కూడా కట్టుబడి ఉంది. For the welfare of the weaker sections, I wish that after this question hour, with the help of my T.R.S. friends and other Members, lot more SC entrepreneurs, ST entrepreneurs and minority entrepreneurs will come forward. The Government is definitely there to help us.

శ్రీ ఎ. చంద్రశేఖర్ : మా సభ్యులు డా.విజయరామారావుగారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాలకు ఏ మేరకు ల్యాండ్ కేటాయించారని అడిగిన దానికి మంత్రిగారు సమాధానం చెపుతూ, విజయరామారావుగారు ఆరాటపడుతున్నారని చెప్పారు. ఆ ఆరాటం మాకు ఒక్కరికే అవసరమా, మీకు అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నాను. మా సభ్యులు అడిగిన దానికి అవునండీ అంటూ పెద్ద లిస్టు ఇచ్చారు. అయితే ఆ లిస్టులో ఏ ఒక్క ఎస్సీ, ఎస్టీ , ఇతర బలహీన వర్గాలకు చెందిన వారైనా entrepreneurs ఉన్నారా ? ఉంటే, ఈ లిస్టులో ఎందుకు పొందుపరచలేదు? కేవలం ఇచ్చామని చెప్పి, ఇద్దరు ముగ్గురు పేర్లు చెప్పినంత

మాత్రాన సరిపోతుందా? గవర్నమెంట్ ఖచ్చితంగా వారందర్ని ఎంకరేజ్ చేసి, దీంట్లోకి తీసుకుని రావలసిన అవసరం ఉంది. రాని పక్షంలో దానిని ఖాళీగా పెట్టి, మళ్లీ ఒకసారి అవకాశం ఇచ్చి అయినా వారిని ఇందులో పొందుపరచాలి. కాని ఈ లిస్టు చూస్తే ఏ ఒక్క బలహీన వర్గానికి చెందిన వారికి ఇచ్చినట్లుగా లేదు.

అంతేకాకుండా, రంగారెడ్డి జిల్లాలోని మణికొండ, శేరిలింగంపల్లి గ్రామాల్లో 700 ఎకరాలన్ని ప్రభుత్వం తీసుకుని, ఎం.ఆర్.ప్రాపర్టీస్‌కు ఇస్తే, ఆ సంస్థ లే అవుట్ చేసుకుని, ప్లాట్లు చేసుకుని అమ్ముకొంటున్నారు. అక్కడ ఎస్సీ, ఎస్టీలకు చెందిన 700 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. వాటన్నింటిని తీసుకుకుని ఆ సంస్థ ప్లాట్లు చేసుకుంటున్నదే తప్ప, ఆ వర్గాలకు ఎటువంటి ప్రయోజనం కల్గించలేదు. కాబట్టి వారికి ఏ విధమైన ప్రయోజనం కల్పిస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారికి స్పష్టం చేయదలచుకొనేది ఏమిటంటే, మంత్రిగారు ఎక్కడెక్కడ భూములు తీసుకున్నదీ వివరాలు ఇచ్చారు. కాని మేము పర్టిక్యులర్‌గా ఆ ప్రదేశం చూసి వచ్చాము. దళితులకు సబంధించి, పేదలకు సంబంధించిన భూముల్ని తీసుకోవడం జరిగింది. అయితే వారికి ఇచ్చిన నష్టపరిహారం అతి తక్కువ. 2001,2002 సంవత్సరాల్లో కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్థుల్ని నిర్దాక్షణ్యంగా తీసుకున్నది గత ప్రభుత్వం గోల్ఫ్ కోర్సుకు సంబంధించి తీసుకున్నది. ఈ ప్రభుత్వం కాదు కదా, గత ప్రభుత్వం కదా సార్. అయితే అక్కడ వారు రెసిస్ట్ చేస్తే, వారిని బలవంతంగా ఎవాక్యూట్ చేసేసి, గోడలు కట్టారు. డబ్బులు మనం కాదు కదా సార్ ఇచ్చేది. We are only the mediators. కనీసం వారితో ఒక మీటింగ్ అయినా పెట్టించండి. ఆ అమౌంట్ ఎక్కువ చేయించమంటే, ఇదేమిటి సార్? అక్కడ చెప్పిందే ఇక్కడ చెపుతున్నారు. ఎంత అన్యాయంగా ఉంది. అదొకటి చూడమని చెపుతున్నాను. రెండవది, నానక్‌రామ్‌గూడలోని దళితులకు సంబంధించి భూముల విషయం కూడా చూడమని చెపుతున్నాను. మీరు నష్టపరిహారం ఇవ్వరు. పారిశ్రామిక వేత్తలే కదా ఇచ్చేది. గోల్ఫ్ కోర్సు వారి చేత ఇప్పించలేని చేతకానితనంతో ఉన్నామా? నేను అనేది ఏమిటంటే, ఈ నష్టపరిహారానికి సంబంధించి మంత్రిగారికి ఓపిక ఉంటే, దయచేసి ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టించమనండి. అప్పుడు దళితులకు, పేదలకు సంబంధించిన విషయాలు చెపుతాము. అందుకు మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా లేదా చెప్పమనండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో మొత్తం 2001-02 నుండి వివరాలు ఇచ్చారు., అప్పటి నుండి తీసుకున్నా, దాదాపు ఆరు వేల ఎకరాల ప్రభుత్వ భూమిని వివిధ ఏజెన్సీలకు ఇస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అంటే రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో నాలుగు వేల ఎకరాల పైబడి వివిధ ప్రాజక్టులకు ఇచ్చింది. సభ్యులు అడిగిన ప్రశ్న చాలా స్పష్టంగానే ఉంది. ప్రశ్నలో ఏముదంటే, disparity in procurement and selling price అని.

ఉ.9-20

ఏ ఏ పెద్ద పెద్ద బడా కంపెనీలకు భూ కేటాయింపులు చేశారు? వారికి ఏ ధరకు ఇచ్చారనే దానికి దీనిలో సమాధానం లేదు. మూడవది ఇక్కడ ఎస్సీ, ఎస్టీలకు, వీకర్ సెక్షన్స్‌కు ఎంత మందికి కేటాయింపులు ఇచ్చారంటే సరైన సమాధానం లేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చెప్పినట్లుగా ఆరు వేల ఎకరాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఒక్క ఇండస్ట్రియలిస్టు అయినా ఉన్నాడా? మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే ఏపీఐఐసీ కింద ఇండస్ట్రియల్ ల్యాండ్ ఉంటేనో, పార్కులలోనో ఎక్కడైనా కేటాయిస్తే కేటాయించవచ్చు కానీ

మంత్రిగారు ఇచ్చిన ఆరు వేల, ఏడు వేల ఎకరాలలో ఉన్న వివిధ ప్రాజెక్టులున్నాయో, దానిలో ఒక్క దళితుడికైనా ఇచ్చిన పరిస్థితి ఉందా? ఇక్కడేమో దళితులనుంచి భూములు లాక్కుంటున్నారు. అసైన్డ్ భూములు కూడా లాక్కుంటున్నారు. ఆ ప్రాజెక్టులలో అలాట్‌మెంట్ ఇచ్చే సమయంలో పెద్దలకు తప్పితే పేదవారికి, దళితులకు ఇవ్వడంలేదు. ఆచరణలో ఎక్కడా వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు.

డా. జె.గీతారెడ్డిః సర్, నేను ఓవరాల్‌గా చెప్పాను. ఎంట్రపెన్యూర్స్ లిస్టు చెబుతూ గుండ్లపోచంపల్లిలోని అపెరల్ ఎక్స్‌పోర్ట్ పార్క్‌లో ఎస్సీలకు ఒకరికి 1793 ఎకరాలు ఇచ్చాము. చెర్లపల్లిలో ఇంకొక పార్క్‌లో ఏడుగురు దరఖాస్తుచేస్తే వారికి దాదాపు 7550 ఎకరాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఆటోనగర్‌లో 12 మంది ఎస్సీ ఎంట్రపెన్యూర్స్‌కు 5400 ఎకరాలు, గాజులరామారంలో పది మందికి పది షెడ్స్‌కు 600 ఎకరాలు, జహీరాబాద్‌లో పది మందికి 600 ఎకరాలు ఇచ్చాము.

(సీపీఐ, సీపీయం, టీఆర్ఎస్ సభ్యులు సీట్లనుంచి లేచి నిలబడి సమాచారం తప్పంటూ అంతరాయం కలిగించారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. మినిస్టర్‌గారు సమాధానం మధ్యలో ఉన్నారు. వారి సమాధానం పూర్తికానివ్వండి. మీరు ఈ విధంగా అడిగితే ఎవరికీ అర్థం కాదు. Let her complete. Please resume your seats. This is not a good practice. మీరు నలుగురూ, నాలుగు విధాలుగా సప్లిమెంట్స్ అడిగారు. Let her complete first.

డా. జె.గీతారెడ్డిః సర్, ఒక్కటి ఇక్కడ చెబుతున్నాను. నేను చెప్పిన సమాధానంలో పొరపాటున ఎకరాలు అన్నాను. ఎకరాలు కాదు స్క్వేర్ మీటర్లు. Let me complete my list. ఎస్సీ ఎంట్రప్రెన్యూర్స్‌కు చెర్లపల్లిలో ఇద్దరికి 200 స్క్వేర్ మీటర్లు ఇచ్చాము. ఆటోనగర్‌లో ఎనిమిది మందికి 2400 చదరపు మీటర్లు, అలాగే మైనారిటీ ఎంట్రపెన్యూర్స్‌కు చెర్లపల్లిలో పన్నెండు మందికి 85,468 చదరపు మీటర్లు, ఆటోనగర్‌లోని సర్వే నంబరు 746లో 12,150 చదరపు మీటర్లు కేటాయించడం జరిగింది.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి నుంచి అంతరాయం)

Mr.SPEAKER: Kishan Reddy garu, this is not good. You cannot dictate. Let her complete first. This is absolutely immaturity. సమాధానం చెప్పిన తరువాత, విని దానికి రెలవెన్స్ ఉందా? లేదా అని అప్పుడు చూడండి. Still if you have any doubt you can ask. ఎస్సీ, ఎస్టీలకు అలకేటెడ్ ల్యాండ్ ఎంత ఉందో వారు దాని వివరాలు చెబుతున్నారు. Minister is in the midst of her reply let her complete first,

డా. జె.గీతారెడ్డిః సర్, ప్రశ్న వేసేటప్పుడు వారు సంవత్సరం వారీగా కేటాయింపులు గురించి అడిగితే నేను ఇచ్చే దానిని. జనరల్‌గా అడిగితే I am doing best of my efforts. ఏ సంవత్సరంలో ఎంత ఇచ్చారనే ప్రశ్న ఉంటే బాగుండేది. ప్రశ్న అడిగినవారిలో కిషన్‌రెడ్డిగారి పేరు కూడా లేదు. కానీ వారు ఇయర్‌వైజ్ ఇవ్వమని అడుగుతున్నారు. తప్పకుండా ఇస్తాం . Let them come in a different form. స్పెసిఫిక్‌గా అడగమనండి. ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు. మాది చాలా ట్రాన్స్‌పరెంటు గవర్నమెంటు. We have nothing to hide. డిస్పారిటీస్ గురించి అడిగితే నేను ఇందాక చెప్పడం జరిగింది. పట్టా ల్యాండ్ తీసుకొన్న తర్వాత whether it is Government Land or Assigned Land కన్సెంట్ అవార్డు కోసం వారితో మాట్లాడి తీసుకుంటున్నాం . జబర్దస్తీగా తీసుకోవడం జరగడంలేదు. నా నియోజకవర్గంలోని వారందరూ

ఒప్పుకొనడంతో ఆ కార్యక్రమం చాలా శాంతియుతంగా జరుగుతోంది. ఒక ఉదాహరణ కూడా ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ అక్వైర్ చేసిన తరువాత ఆ భూమిలో అరవై శాతం లేఔట్ వేసుకోవచ్చు. మిగతా 40 శాతం ఓపెన్ స్పేస్‌గా ఉంటుంది. ఆ స్థలంలో రోడ్లు ఉంటాయి, కామన్ ఫెసిలిటీస్ ఉంటాయి. వాటర్, ఎలక్ట్రిసిటీ ఉంటుంది. ఇవన్నీ ఇచ్చిన తరువాత ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా క్రియేట్ చేయాలి. ఔట్‌సైడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ఇవ్వాలి. ఎందుకంటే అప్రోచ్ రోడ్స్ ఉంటాయి. అలాగే విద్యుత్, నీరు ఎంతో దూరం నుంచి తీసుకరావాల్సి ఉంటుంది. వారికి అర్థం కావాలంటే ఒక ఉదాహరణ చెబుతాను. అక్వైర్ చేసిన స్థలం ధర చదరపు మీటరు ధర ముప్పై అయిదు రూపాయలుంటే డెవలప్ చేయడానికి మనకు నూట ముప్పై రూపాయలు చదరపు గజానికి పడుతుంది. ల్యాండ్ కాస్ట్ ముప్పై అయిదు రూపాయలు కలిపితే మొత్తం 165 రూపాయలు అవుతుంది. డిస్పారిటీ ఎందుకు వస్తుందంటే దానికి సరైన కారణం ఉంది. అకారణంగా ఏదీ పెరగడంలేదని గౌరవసభ్యులకు తెలియజేయాలనుకుంటున్నాను. అలాగే నోముల నర్సింహ్మయ్యగారు మరలా ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ పెట్టమని చెప్పారు. 2001వ సంవత్సరంలో జరిగిన దానిని ప్రస్తావించారు. అప్పుడు జరిగినదాని గురించి తప్పకుండా పరిశీలిస్తాను. నరేంద్రకుమార్‌గారు ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడారు. డిస్పారిటీస్ గురించి నా జవాబులో నా దగ్గరున్న సమాచారం ప్రకారం ఇవ్వడం జరిగింది. వారికి ఇంకేమైనా సమాచారం కావాలంటే స్పెసిఫిక్ కేస్ గురించి చెప్పమనండి. స్పెసిఫిక్ కేసేమైనా ఉంటే అడగమనండి. Ask them to come in a different form. We are ready. 5 సంవత్సరాలలో ఎంతమంది ఎంట్రపెన్యూర్స్ ఉన్నారనేది తెలియజేశాను.

(తెలంగాణా రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ సభ్యులనుంచి అంతరాయం)

MR, SPEAKER: That's enough now. Question No. 6868 has been postponed at request of the Member. Question No. 7399 Minister for Rural Development. Vijayarama Rao garu, that's enough. I have given you half an hour. దీనిని బ్రాడెన్ చేయాలంటే ప్రశ్నోత్తరాల సమయంలో వీలుండదు. మీరు అడిగిన స్పెసిఫిక్ ప్రశ్నక సమాధానం వచ్చింది. మీరు ఓవరాల్‌గా అడిగారు. You avail some other opportunity and you can always come back to the House. The House cannot be struck up on one question.

ఉ.9.30

You will be given opportunity. Next question - Hon'ble Minister for Rural Development. మొదటి ప్రశ్నపైనే సభ మొత్తాన్ని స్టాల్ చేయడం మంచిది కాదు. మీరు అడిగిన దానికి మంత్రిగారు సమాధానం ఇచ్చారు. మీరు ఇంకా బ్రాడర్‌గా అడుగుతున్నారు. దానికి మీరు వేరే రూపంలో రండి. She has already said about Floor Leaders meeting.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

భూములు కొనడంలో గాని, ఇవ్వడంలో గాని ఉన్న disparity గురించి కూడా చెప్పారు. మంత్రిగారు చెపుతున్నప్పుడు మీరు అల్లరి చేస్తుంటే ఎట్లా వినిపిస్తుంది? When she is replying మీరు ఓపికతో వినాలి. I am sorry. It is not good. Whenever Minister replies you have to listen. మీరు విన్న తర్వాత, మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే, అప్పుడు అడగాలి. I am making it very clear. It is not good. You wanted Floor Leaders meeting.

శ్రీ నోముల నర్సింహయ్య : ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, మీరు అడిగారు. మంత్రిగారు చెప్పారు. మీరు ఫర్దర్‌గా అడిగారు. She will examine it.

శ్రీ నోముల నర్సింహయ్య : మీటింగ్ పెట్టించమనండి.

మిస్టర్ స్పీకర్ : వారు అదే చెప్పారు కదా ! The Minister has replied. If you want to get some more information you have got opportunity. They will examine and inform you. Minister for Rural Development. That is enough. Please co-operate.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, answer to A........

డా.జి. విజయరామారావు : సార్, ప్రొటెస్టు అయినా మమ్మల్ని చెప్పనీయండి.

MR. SPEAKER: Government reply is final. Nothing more. You please register your protest. The protest should be very brief.

డా.జి. విజయరామారావు : సార్, ప్రభుత్వం దళితుల నుండి, బలహీన వర్గాల నుండి నిర్దాక్షిణ్యంగా అసైన్డ్ భూముల్ని, పట్టా భూముల్ని సేకరిస్తున్న సందర్భంలో వారికి సరిపోయేంత, ఖచ్చితమైన నష్టపరిహారం చెల్లింపులు చేయడంలో ప్రభుత్వం పక్షపాతం వహించినందువల్ల, అట్లాగే తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన దళితుల, బలహీన వర్గాలకు చెందిన భూముల్ని తీసుకోవడంలోనూ, అదే విధంగా నగర పరిసర ప్రాంతంలో దళితులకు అసైన్డ్ చేయబడిన 475 ఎకరాల్ని ల్యాంక్ గ్రూపు సంస్థలకు ఇవ్వడంలో ప్రభుత్వం చూపించిన శ్రద్ధ, సేకరించిన భూమిని ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేటాయించడంలో చూపించలేదు. ఎస్సీలకు ఎంత మందికి ఇచ్చారు అంటే, ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇందులో ఇవ్వలేదు. శేరిలింగంపల్లి, మణికొండ ప్రాంతంలో దళితులకు చెందిన అసైన్డ్ భూముల్ని సేకరించి, ఇతర పారిశ్రామిక వేత్తలకు కేటాయిస్తున్నారు. అది కూడా 2001 సంవత్సరం ముందు జరిగిన కేటాయింపు వివరాలు చెపుతున్నారు. అలా చెప్పి సభను సంతృప్తి పరచడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన దళితుల భూముల్ని సేకరించి తెలంగాణేతరులకు కేటాయింపులు చేసిన సందర్భంగా టి.ఆర్.ఎస్. పక్షాన మా నిరశన తెలుపుతూ, వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్‌సార్, రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో వేలాది ఎకరాల్ని సేకరించారు. ఒకసారి కేటాయింపులు కనుక చూసినట్లయితే, బలహీన వర్గాలకు సంబంధించి, పారిశ్రామిక వేత్తలకు సంబంధించి ఎవరికైనా ఎలాంటి కేటాయింపులు చేయలేదు. పర్టిక్యులర్స్ అడిగితే దానికి సంబంధించి జవాబు చెప్పడం లేదు. దళితులు కొన్ని సంవత్సరాలుగా ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. అటువంటి భూములకు నష్టపరిహారం కూడా చెల్లించకుండా స్వాధీనం చేసుకున్నారు. మా టైమ్‌లో కూడా కొన్ని ప్రాజక్టుల కొరకు తీసుకున్నప్పుడు మేము నష్టపరిహారం ఇచ్చాము....Just I am making a reference.

MR. SPEAKER: Reference can be made. But, lengthy speeches will not be allowed. If you want to bring to the notice of the House ...

(Interruptions)

MR. SPEAKER: You have to listen to me. మొదట మీ పార్టీ వారు కూడా అడిగారు. దానికి మినిస్టర్‌గారు ఇచ్చిన రిప్లయ్ ఈజ్ ఫైనల్. This is the first question. You have to kindly bear with me. మీరు నిరశన తెలపాలనుకుంటే, the protest has to be very specific.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : దళితుల దగ్గర నుండి సేకరించిన భూములకు కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదు. గతంలో మేము ఇచ్చాం కనుక నేను రిమైండ్ చేయదలచుకున్నాను. అపరెల్ పార్కుకు, బయోటెక్ పార్కుకు, ఏయిర్‌పోర్టుకు సంబంధించి తీసుకున్న భూములకు ఇచ్చాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సేకరించినటువంటి భూములకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, 40,50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న భూములకు నష్టపరిహారం ఇవ్వకుండా, బలవంతంగా దళితుల్ని తొలగించి, భూముల్ని సేకరిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్నారు కాని, ఒక్క ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు చెందిన పారిశ్రామిక వేత్తలకు ఒక్క ఎకరం కూడా కేటాయించలేదు ఈ ప్రభుత్వం. సభను ఈ రోజున మంత్రిగారు తప్పుదోవ పట్టించే విధంగా జవాబు చెపుతున్నారు. బలహీన వర్గాల వారి నుండి భూముల్ని సేకరించినపుడు కనీసం వారికి ఇళ్ల పట్టాలైనా ఇవ్వడం లేదు. నేను ఇదే అంశం గురించి గతంలో సభలో అనేకసార్లు చెప్పినా వినలేదు. ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, బ్యాన్ పెట్టుకుని కూర్చొన్నారు. మా టైమ్‌లో మేము బ్యాన్‌కు రిలాక్సేషన్ ఇచ్చాము. ఆ విధంగా చేయకుండా ఈ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నందుకు నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారిని చాలా సూటిగా వారికి అర్థమయ్యే విధంగా అడిగాను. దళితులు, బలహీన వర్గాల నుండి సేకరించిన భూములకు ఇంతవరకు నష్టపరిహారం రాలేదు. 2001-02కు సంబంధించి మీరు సేకరించిన లక్షలాది ఎకరాల భూమికి ఇంకా చాలా రావలసి ఉంది. మీకు చెప్పితే, నిమ్మకాయ వాటంగా చూస్తున్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ప్రభుత్వమే. ఆ ప్రభుత్వమే ఉన్నదని మంత్రిగారు అనుకుంటున్నారు. మీరు ఇందిరమ్మ రాజ్యంలోకి వచ్చామన్న సంగతి మరచిపోతున్నారు. కనీసం బలహీనవర్గాలకు సంబంధించిన భూముల్ని ఉంచమంటే, ఉంచడం లేదు. అది గుంజుకుంటున్నారు. ఇష్టంతో ఇచ్చారని చెప్పడం ఇంతకంటే అసత్యమైన విషయం సభలో ఇంకేముంటుంది సార్? మీరు ఇచ్చిన లిస్టులో వ్యక్తుల పేర్లు లేవు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారి వివరాలు లేవు. మా దగ్గర వివరాలు ఉన్నాయి. మేము ఆ ఏరియా అంతా తిరిగి వచ్చాము. కాబట్టి దయచేసి ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమంటే, దానిని ఎగ్జామిన్ చేస్తామని చెప్పడం ఏమిటి అధ్యక్షా? మీ తప్పులు బయట పడతాయని బాధ తప్ప ఇంకొకటి లేదు. ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలకు సంబంధించిన అసైన్డ్ భూములు గుంజుకోవడం ద్వారా వాళ్లు తింటున్న విస్తళ్లో మన్ను పోసినట్లయింది. అల్లాడుతున్నారు. పారిశ్రామిక వేత్తలతో ఇప్పించే డబ్బులు ఇప్పించడంలో కూడా ప్రభుతం ఎందుకు వైఫల్యం చెందుతోంది? కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్లు ఇదేమిటి సార్? ఇది ఇందిరమ్మ ప్రభుత్వమా, దోపిడీ ప్రభుత్వమా? అందుకే ప్రభుత్వ వైఖరికి నిరశనగా సిపిఎం పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

ఉ. 9.40

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా మీ ద్వారా అడిగాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఎస్.ఇ.జెడ్‌లలో ఎంత మంది దళితులకు భూమి అలాట్ చేశారని అడిగాను. ఈ ప్రభుత్వం రాకముందు ఉన్నటువంటి లిస్ట్ చదువుతున్నారు. దళితులు స్వచ్ఛందంగా ఇస్తున్నారు, సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి గారు అన్నారు. దళితుల భూములను ఈ ఎస్.ఇ.జెడ్‌ల క్రింద తీసుకున్నారు, వాళ్లకు అసంతృప్తి ఉంది. ప్రభుత్వం, మంత్రి గారు నాతోబాటు రావడానికి సిద్ధంగా ఉన్నారా? నేను వారిదగ్గరకు తీసుకెళ్తాను. ఎస్.ఇ.జెడ్‌ల క్రింద ఒక కంపెనీకి మూడు వేల ఎకరాలు కేటాయిస్తున్నారు. ప్రపంచంలో ఇంత కంటే వింత ఎక్కడైనా ఉందా? ఒక కంపెనీకి ఆవరేజ్‌గా మూడు వేల ఎకరాల భూమిని మీ ప్రభుత్వం కేటాయించింది. ఏ రకంగా పేదలు బ్రతుకుతారని అడుగుతూ మంత్రి గారు జవాబు సభను తప్పుదోవ పట్టించేటట్లు ఉందని తెలియజేస్తూ బి.జె.పి తరఫున నిరసన తెలుపుతూ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బిజెపి సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ పరిశ్రమల కోసం వివిధ వ్యక్తుల నుండి సేకరించిన భూమికి సంబంధించి చర్చ జరుగుతుంది. పేదల దగ్గర నుండి భూములు సేకరిస్తున్నప్పుడు, దానికి సంబంధించి ప్రభుత్వ భూములైనా సరే ఏ భూములైనా సరే సేకరించినప్పుడు, విక్రయించినప్పుడు మార్కెట్ ధర ఇవ్వవలసిన అవసరం ఉంది. వ్యవసాయల భూములు సేకరించడం వల్ల, వాళ్ల కుటుంబాలను బజారుపాలు చేసినట్లు అవుతుంది. దీనిని పునరాలోచించాలని కోరుతున్నాను. కోకాపేట, ఇతర భూములకు సంబంధించి పెద్ద ఆందోళన జరుగుతుంది. ప్రభుత్వ పక్షాన లోతైన అధ్యయనం జరుగుతుంది. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమని అడిగాము. పరిశీలనలో ఉందని మంత్రి గారు చెప్పారు కాబట్టి దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాము.

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఒక్కరికీ ఒక ఇల్లు కూడా కట్టలేదని వాళ్లు అవాస్తవాలు చెబుతున్నారంటే, మిస్‌లీడ్ చేసేది వాళ్లా నేనా? 500 కోట్ల రూపాయలు వీకర్ సెక్షన్ హౌస్ సైట్‌కి ఈ ప్రభుత్వం కేటాయించింది. 20 లక్షల ఇళ్లు కడుతున్నాము. ఎవరికి ఈ ఇందిరమ్మ ప్రోగ్రామ్, వీకర్ సెక్షన్స్‌కే కదా! ఎప్పుడైనా వాళ్లకి ఈ ఆలోచన వచ్చిందా? ప్రీవియస్ గవర్నమెంట్‌కి వీకర్ సెక్షన్స్‌ను ఆదుకోవాలనే ఆలోచన ఎప్పుడైనా కలిగిందా? ఈరోజు ఈ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో జరుగుతుంటే ఒక్కరికీ ఒక్క ఇల్లు కట్టలేదని చెబుతున్నారంటే it is misleading the House and misleading the State. I want to go on record that this Government is spending Rs. 500 crores for house sites and also it is getting 20 lakh houses done. నేను ప్రీవియస్ గవర్నమెంట్‌లో ఉన్నానని నోముల నర్సింహయ్య గారు అంటున్నారు. అది ఎంత తప్పు సార్. ఎందుకుంటాను సార్ ప్రీవియస్ గవర్నమెంట్‌లో? What connection I have got? Of course, the Government is a continuous process and there is no denial of it. లెక్కలు చెప్పింది వాళ్లు, ప్రశ్న ఎలా వేశారో మీరు చూడండి సార్? ఏ సంవత్సరం నుండి ఏ సంవత్సరం అని అనలేదు. May I give figures and facts of 1974? Even then, I have taken five years. మా గవర్నమెంట్‌లో కాకుండా , ప్రీవియస్ గవర్నమెంట్‌లో రెండు, మూడు సంవత్సరాల నుండి ఏమి జరిగిందో కూడా ఇవ్వడం జరిగింది. దానిని కూడా తప్పు పడుతున్నారు. కాంపెన్సేషన్ పే చెయ్యలేదని అంటున్నారు. ఒకసారి సింగూర్‌ని గుర్తు చేసుకోమనండి. ఎవరికీ కాంపెన్సేషన్ ఇవ్వలేదని చెబుతున్నారు.

స్పెసిఫిక్‌గా చూపించమనండి. ఎవరికి ఇవ్వలేదో చెప్పమనండి. కాంపెన్సేషన్ ఇవ్వకుండా బలవంతంగా లాక్కున్న ఇష్యూని ఒకటైన తీసుకొచ్చి చూపించమనండి. I really want at least one case to be brought to the notice of the Chief Minister - one case where we have not given compensation or forcibly taken the land. ప్లీ మళ్లీ మళ్లీ హౌస్‌ని తప్పుదోవ పట్టిస్తున్నారు. సింగూర్ విషయంలో ఎవరు చనిపోయారు, ఎంత మంది చనిపోయారు అనే విషయాలు ఒకసారి గుర్తుచేసుకోమని అడుగుతున్నాను. బి.జె.పి సభ్యుడు యంగ్‌మాన్. నందిగ్రామ్ వెస్ట్‌బెంగాల్‌లో ఉంది. టాటా మోటర్స్ సార్. కమ్యూనిస్ట్ పార్టీ అక్కడ ఉంది. అలాంటివి చేస్తున్నారక్కడ. వాళ్లు కూడా ఆలోచిస్తున్నారు. we have to go for industrialization. అని చెప్పి. నేను తప్పుపట్టడం లేదు. కాని సమస్యలు ఎక్కడ ఉన్నాయి? ఈరోజు 11 పర్సెంట్ గ్రోత్ ఉంది ఇండస్ట్రీలో. బెస్ట్ ఇండస్ట్రియల్ స్టేట్ అని వరల్డ్ బ్యాంక్ సర్వే చూపించింది. ఇవన్నీ మా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత జరుగుతుంటే ఓర్వలేక ఇదంతా చేస్తున్నారు. ఇది మంచిది కాదు. బి.జి.పి సభ్యులు he is a young fellow. కొత్తగా వచ్చిన వ్యక్తి. ఆయన ప్రశ్న కూడా సరిగ్గా వినలేదు. ఎస్.ఇ.జెడ్ల గురించి ఎవరు మాట్లాడుతున్నారు? We are not talking about special economic zones. ఎస్.ఇ.జెడ్‌ల గురించి చాలా కూలంకషంగా జవాబు చెప్పడం జరిగిపోయింది. This is nothing to do with SEZs. ప్రీవియస్ గవర్నమెంట్ లెక్కలు చెబుతున్నారని అంటున్నారు. ప్రీవియస్ గవర్నమెంట్ లెక్కలు కాదు. ఆయన ఫిగర్స్ కూడా సరిగ్గా చూసుకోలేనట్లున్నాడు. I have given the present Government figures. For 2004-05, 2005-06, 2006-07 లో ఏ గవర్నమెంట్ ఉంది సార్, మేమున్నామా ఇంకెవరైనా ఉన్నారా? That is also he is not bothered. సి.పి. ఐ మిత్రులు మాట్లాడుతూ ఫోర్సిబుల్ అక్విజిషన్ అని అంటున్నారు. ఎక్కడా ఫోర్సిబుల్‌గా జరగడం లేదు. We have been very, very ...ఇంకా బెస్ట్ ప్యాకేజ్ ఇస్తున్నామని వేరే వాళ్లు మన పాఠం చదువుకొని వెళ్తున్నారు. Rehabilitation package is very beautiful. మన రంగారెడ్డి, మెదక్ జిల్లాల గురించి అడిగారు. మిగతా జిల్లాలు కూడా తీసుకుంటే ఫార్మా సిటీ విషయంలో కాని ఇతరత్రా విషయాలలో గాని అక్కడ రిహాబిలిటేషన్ ప్యాకేజ్ is very beautiful. డెవలప్డ్ ల్యాండ్ ఇచ్చి ముఖ్యమంత్రి గారు ఒక ప్యాకేజ్ తీసుకొచ్చారు. విజయరామారావు గారికి నా కాన్స్‌టిట్యుయెన్సీ అంటే చాలా ఇంట్రస్ట్ సార్. నిన్న పోలియో డ్రాప్స్ నేను వెయ్యవలసి ఉంటే, ప్రొటోకాల్ ఉల్లంఘించి ఆయనే వేసి వచ్చాడు. కాన్స్‌టిట్యుయెన్సీ ఎం.ఎల్.ఏను నేను అక్కడ ఉంటే ప్రొటోకాల్ కూడా పాటించకుండా ఆయనే వెళ్లి వేసి వచ్చాడు. అంత ఇంట్రస్ట్ సార్ ఆయనకి. అది కూడా నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎం.ఎల్.ఆర్ మోటార్స్ దగ్గరకు వెళ్లి వాళ్లను రెచ్చగొట్టి వచ్చారు. తప్పు అయిపోయింది అని వాళ్లు పెద్ద లెటర్స్ మాకు ఇచ్చారు, మళ్లీ తీసుకురండి, మాకు కావాలి ఈ మోటర్ కంపెనీ అని వాళ్లు చెప్పడం జరిగింది. కాలకల్, ముప్పిరెడ్డి పల్లి, జీడిపల్లి విలేజెస్‌లో మేము తీసుకుంటూ ఒక మంచి ప్యాకేజ్ వర్కవుట్ చేస్తున్నాము. ఆయనకు ప్యాకేజ్ గురించి తెలియదు. నన్ను అడగొచ్చు కదా. ఎక్స్‌గ్రేషియా five lakhs per acreకి వాళ్లు ఒప్పుకున్న తరువాతే మనం చేసాము. హౌస్ సైట్స్ ఇస్తున్నాము. Financial assistance for construction of houses. Employment and training to each beneficiary from every family ఇస్తున్నారు. ఎ.పి.ఐ.సికి సంబంధించి, 37 కోట్ల రూపాయలు ఎక్స్‌గ్రేషియా క్రింద ఎస్సైనీకి ఇస్తున్నాము. అస్సైన్‌మెంట్ ల్యాండ్ అది, గవర్నమెంట్ ల్యాండ్ అది. పబ్లిక్ ప్రాపర్టీని తీసుకునే హక్కు మనకు ఉంది. మేము చాలా ఉదార స్వభావంతో, ముఖ్యమంత్రి గారు స్పెషల్ ఇంట్రస్ట్ తీసుకొని, ఇళ్లు ఇచ్చి, ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇంత కంటే మంచి ప్యాకేజ్ ఎవరైనా ఇవ్వగలతారా? ఇవన్నీ బేస్‌లెస్ అలిగేషన్స్. అంతా రాజకీయం చేస్తున్నారు. ఇది అనవసరం. చాలా అవాస్తవాలు చెప్పారు. ఎక్కడా ఫోర్స్‌బుల్‌గా చెయ్యలేదు. చాలా చాకచక్యంగా జరుగుతుందని మీ ద్వారా చెబుతున్నాను.

ఉ. 9.40

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఒక ముఖ్యమైన విషయాన్ని గౌరవసభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను. ఎక్కడైనా ఒక ప్రాజెక్ట్ కట్టాలంటే let it be an industrial project or let it be an irrigation project ఎక్కడైనా ప్రాజెక్ట్ కట్టాలంటే భూమి అక్వైర్ చెయ్యక తప్పదు. Projects just cannot come within a year. సో, ప్రాజెక్ట్ కట్టడానికి భూమి అవసరం వచ్చినప్పుడు అక్వైర్ చెయ్యవలసి వస్తుంది. ఆ విధంగా అక్వైర్ చెయ్యవలసి వచ్చినప్పుడు, ఒక పట్టా ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా లేక గవర్నమెంట్ అసైన్డ్ ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా లేక ఇరిగేట్ అవుతున్న ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా లేక నాన్ ఇరిగేటెట్ ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా అనే సమస్య వచ్చినప్పుడు, Between patta land and assigned land the assigned land will be taken on preference. అట్లాగే between irrigated land and non-irrigated land the non-irrigated land will be taken on preference. కారణం ఏమిటంటే, ఇరిగేటెట్ ల్యాండ్‌లో ప్రొడక్టీవిటీ లెవల్ ఎక్కువగా ఉంటుంది. నాన్ ఇరిగేటెట్ ల్యాండ్‌లో ప్రొడక్టీవిటీ లెవల్ తక్కువగా ఉంటుంది. ఏదైనా ప్రాజెక్ట్ గురించి ల్యాండ్ అక్వైర్ చెయ్యాలనుకున్నప్పుడు వీలున్న చోట నాన్ ఇరిగేటెడ్ ల్యాండ్ , మెట్ట పొలాన్ని అక్వైర్ చేసే ప్రయత్నం చేస్తాము. అట్లాగే, పట్టా ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా, అసైన్డ్ ల్యాండ్ అక్వైర్ చెయ్యాలా అన్నప్పుడు డెఫినెట్‌గా అసైన్డ్ ల్యాండ్ అక్వైర్ చెయ్యడానికి సుముఖత చూపిస్తాము. ఇది మేము వచ్చినతరువాత చేస్తున్నది కాదు ఎప్పటి నుండో జరుగుతుంది. కారణం ఏమిటంటే, ఒక బీద వర్గానికి సంబంధించి బీద వాళ్లకు ఏ ఒక్కసారైనా అయిదు సంవత్సరాల క్రితమో, పది సంవత్సరాల క్రితమో ప్రభుత్వం అసైన్డ్ చేసి ఉంటుంది, ఫ్రీ అఫ్ కాస్ట్. ఆ అసైన్డ్ ల్యాండ్ అగ్రికల్చర్ కోసం అసైన్ చేసినప్పుడు ఎవరైతే లబ్ధిదారుడుంటాడో, ఆ రైతు ఎల్లకాలం కేవలం వ్యవసాయానికి మట్టుకే వాడుకోవలసి ఉంటుంది. వ్యవసాయానికి కాకుండా వేరే దేనికి వాడుకోడానికి వీలుండదు. Either under real estate he cannot sell it or for any other purpose he cannot use. అటువంటప్పుడు ప్రభుత్వానికి సంబంధించి అక్విజిషన్ చెయ్యవలసి వచ్చినప్పుడు ఆ అసైన్డ్ ల్యాండ్ అక్వైర్ చెయ్యడమే బెటర్ అనుకుంటుంది ఈ ప్రభుత్వం. కారణం ఏమిటంటే, ఈ అసైన్డ్ ల్యాండ్ వేరే దేనికీ కూడా ఈ అసైనీ వాడుకోలేనప్పుడు, వ్యవసాయం మట్టుకే చేసుకోవాలసి వచ్చినప్పుడు, వ్యవసాయంలో ఆదాయం ఎంత వస్తుందని చూసి పక్కన ఏదైనా వ్యవసాయ భూమి కొనుక్కోవలసి వచ్చినా కూడా ఎక్స్‌గ్రేషియాగా, ఈవెన్ గవర్నమెంట్ ల్యాండ్, గవర్నమెంట్ ఫ్రీగా ఈ అసైనీకి ఇచ్చినా కూడా, అది మళ్లీ గవర్నమెంట్ వెనక్కి తీసుకోవలసివచ్చినప్పుడు ఎక్స్‌గ్రేషియాగా రెండు, మూడు లేక నాలుగు లక్షల రూపాయలిచ్చే పరిస్థితి ఉంది. ఈ డబ్బు తీసుకెళ్లి ఇంకొంచెం దూరంగా ఇంత కంటే మంచి భూమి కొనుక్కోడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా భూసేకరణలో ఈ ప్రభుత్వం చాలా లిబరల్‌గా ఉంటుంది. ప్రతిపక్షాలు ఎన్నో రకాలుగా కావాలని రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నాయి. దాదాపు ఏడెనిమిది మాసాల క్రితం మొన్న కృష్ణపట్నం పోర్ట్ దగ్గర ఒక ఇండస్ట్రీకి ల్యాండ్ అక్వైర్ చెయ్యవలసి వచ్చింది. It is a wet land. వెట్ ల్యాండ్ అక్వైర్ చెయ్యవలసి వచ్చినప్పుడు దాదాపు సంవత్సర రోజుల క్రితం అక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులున్నారు. ఆయన ఎకరానికి కనీసం ఆరున్నర లక్షల రూపాయలు ఇవ్వమని అన్నారు. ఆరున్నర లక్షల రూపాయలు ఇవ్వమని ఆయన అడిగితే ప్రొసీజర్ అంతా ఫాలోఅయి ఏడు లక్షల రూపాయలకు పైగా ఆ ల్యాండ్ అక్వైర్ చేస్తే, మళ్లీ ఒక పది మంది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యులను తీసుకొని ఏడు లక్షలు కాదు, పద్నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని నా క్యాంప్ ఆఫీసుకు వచ్చారు. నాకు తెలుసు కాబట్టి విషయం, ఇదేమిటి, నువ్వే, సరిగ్గా

ఆరు మాసాల క్రితం ఇదే భూమికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వమని అంటే, మేము ఏడు లక్షల రూపాయలు ఇస్తే, ఏడు లక్షల రూపాయలు కాదు పద్నాలుగు లక్షల రూపాయలంటే ఇదెక్కడి న్యాయం అని అడిగాను.

అధ్యక్షా, మిడ్ మానేరుకు సంబంధించి ఇంతకుముందు మా చాడా వెంకటరెడ్డి గారు, కరీంనగర్‌కు చెందిన శాసనసభ్యులందరికీ సరిగ్గా అరగంట క్రితం ఇక్కడ మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో మిడ్‌మానేరుకు సంబంధించి కొన్ని వేల ఎకరాలు అక్వైర్ చెయ్యవలసి వస్తుంది. అక్కడ భూమి అక్వైర్ చెయ్యవలసి వచ్చినప్పుడు, స్థానికంగా అక్కడ భూమి విలువ లక్ష రూపాయలకు కొంచెం అటూ, ఇటూగా ఉండొచ్చు. లక్ష రూపాయలకు అటూ, ఇటూగా ఉన్న భూమిని రెండు లక్షల పది వేల రూపాయలతో మేము అక్వైర్ చేస్తున్నాము. కరీంనగర్ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు గారు అక్కడకు వెళ్లి మిడ్‌మానేరుకు సంబంధించిన భూమికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలి, అయిదు లక్షల రూపాయలు ఇవ్వాలని మాట్లాడి వచ్చారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు మూడు లక్షల రూపాయలు ఇప్పిస్తాము, నాలుగు లక్షల రూపాయలు ఇప్పిస్తాము, మీరు అక్విజిషన్‌కు వెళ్లొద్దు, మీరు ఊర్లోకి ఎవరిని రానివొద్దని చెబుతున్నారు. ఈ రెచ్చగొట్టే కార్యక్రమాల వల్ల ల్యాండ్ అక్విజిషన్ జరుగుతుందా? మిడ్ మానేరుకు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ లేట్ అయితే, ప్రాజెక్ట్ కట్టడం లేట్ అయితే అది కరీంనగర్ జిల్లాకు ఏమైనా ప్రయోజనమా? మానవీయతా దృ క్పథంతో చూసి, మార్కెట్ విలువ కంటే ఏ మాత్రం తక్కువ ఇవ్వకుండా ఇస్తున్నాము. అసైన్డ్ ల్యాండ్‌కి కానివ్వండి, పట్టా ల్యాండ్‌కి కానివ్వండి, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి, ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్‌కి ల్యాండ్ అక్వైర్ చెయ్యవలసివచ్చినప్పుడు we are aware of that. ఇంత కాలం అందులో పనిచేసి, అంతో ఇంతో పొలం తీసుకుంటున్న రైతుకు అది లేకపోతే ఇబ్బంది పడతారనే ఉద్దేశ్యంతో పది రూపాయలు విలువ ఉంటే, ఇరవై రూపాయలు ఇస్తున్నాము. ఇరవై రూపాయలు కాదు, రెండు వందల రూపాయలు ఇవ్వాలంటే అది కష్టం. ప్రభుత్వం మీద కోపంతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు సృ ష్టించొద్దని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి చేస్తుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. ఇవ్వాళ గీతారెడ్డి గారు తన కాన్స్‌టిట్యుయెన్సీ విషయం చెప్పారు. అక్కడ కొన్ని వందల ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్‌ని మళ్లీ ఇప్పుడు డబ్బులిచ్చి గవర్నమెంట్ కొంటుంది. ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము, ఇళ్ల స్థలాలు ఇస్తున్నాము అంతేకాకుండా అక్కడ ఇళ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నాము. ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాలు చేస్తున్నాము, అన్సిలరీ పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాము. అవసరమైతే ఐ.టి.ఐలు పెట్టడానికి కూడా ఏమాత్రం వెనుకాడడం లేదు. వీలున్నంత ఎక్కువగా ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం తప్పనిసరిగా చెయ్యాలి. మరీ ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో మెట్ట పొలాలలో ఎంత ఎక్కువ కార్యక్రమాలు చేస్తే అంత ఎక్కువ పరిశ్రమలు వస్తాయి. ఒక మంచి వాతావరణం ఏర్పడుతుంది. పరిశ్రమలు బాగా వస్తున్నప్పుడు భూములు అక్వైర్ చెయ్యాలి. అక్వైర్ చేస్తున్నప్పుడు రైతులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చెయ్యాలి. I only request the Opposition Parties to kindly cooperate. Let us all come together and see to it that-- ఎక్కువ ఎంప్లాయిమెంట్ రావడానికి ప్రయత్నం చేద్దాము, అభివృద్ధి సాధించడానికి ప్రయత్నం చే ద్దాము. బీద వర్గాల వారికి సంబంధించి వాళ్లు, మాట్లాడడం ఏమిటి? ఈ సంవత్సరమే 500 కోట్ల రూపాయలు వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి ఇళ్లకు సంబంధించిన భూసేకరణ గురించి బడ్జెట్‌లో కేటాయించాము, ఖర్చు పెడుతున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పది, ఇరవై కోట్ల రూపాయల కంటే వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన భూసేకరణ కోసం ఎప్పుడైనా ఖర్చు పెట్టారా అని అడుగుతున్నాను. ఇంత బాగా పనిచేస్తుంటే అభినందించడం లేదు. అభినందించకపోతే అభినందించకపోయారు, ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చెయ్యవద్దని మనవి చేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన డా.జి. విజయరామారావుచే అంతరాయం)

MR.SPEAKER: You have registered your protest. మీరు నిరసన తెలిపి బయటకు వెళ్లారు. నిరసన తెలిపి బయటకు వెళ్లినతరువాత Government definitely has a right to reply. మీరు లేవనెత్తిన ప్రతి అంశం పై వారు సమాధానం చెప్పుకోవాలి. సభ దృష్టికి తీసుకొచ్చే బాధ్యత మీ పై ఉంటుంది, వారి పై ఉంటుంది. That is enough. The issue is closed.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన డా.జి. విజయరామారావుచే తిరిగి అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: సార్, నేను జవాబు చెబుతుంటే ఊరికే ఇలా మధ్యలో ఇంటరప్ట్ చెయ్యడం మంచిది కాదు.

MR. SPEAKER: మినిస్టర్ గారు, ఒక్క నిమిషం కూర్చొండి. Vijayarama Rao garu, the issue is closed. If you have anything else, please write to me. I will examine it. ఈ హౌస్ పద్ధతితో నడవాలి. What is this? మీరు ఫ్లోర్ లీడర్. మీరు మాట్లాడినప్పుడు అనేక అంశాలు చెప్పారు, వాకవుట్ కూడా చేశారు. Government has replied. The issue is closed. You are a senior member.

(INTERRUPTIONS)

నా పేరు తీసుకున్నారని మీరు, ఇంకొకరి పేరు తీసుకున్నారని మరొకరు, ఈ విధంగా అంటే కొనసాగదు. It is over. I will sort it out. మీరు మాట్లాడారు, నిరసన తెలిపారు, బయటకి వెళ్లిపోయారు. ఈ ప్రశ్నకు సంబంధం ఉన్నా లేకపోయినా అనేక అంశాల పై మీరు మాట్లాడారు. అయిపోయింది. The matter is closed now. This is not a procedure. Vijayarama Rao garu, you please sit down. Once you staged a walk-out, the matter is closed.

ఉ.10.00

మీరు బయటకు వెళ్లి మళ్లీ వచ్చి, నా పేరు తీశారు మాట్లాడతానంటే, మళ్లీ వారు మాట్లాడటం, ఇలా దినం అంతా దీనితోనే అయితే హౌస్ నడవదు. You have made lot of references. Government has replied to it. మీరు వినండి. డెఫినిట్‌గా మీరు ఏ నియోజకవర్గాని కైనా వెళ్లి ధర్నాలు, నిరశనలు మీ పార్టీ తరపున కార్యకలాపాలు చేసుకోవచ్చు. There is absolutely nothing wrong in it. Please sit down.

( గౌ. సభ్యులు శ్రీ జి. విజయరామారావు, నాయని నరసింహా రెడ్డి ల నుంచి అంతరాయం)

The matter is closed. You have to understand. You are a Floor Leader. What is this? From the Chair repeatedly it is made clear. ఇది కూడా అర్ధం చేసుకోకపోతే ఎట్లా? మొదటి ప్రశ్న 9 గంటలకు ప్రారంభమయింది. గంట అయ్యింది. మీరు రెండు మూడు సార్లు అడిగేరు. సమాధానం పైన మీ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మీరు వాకవుట్ చేశారు. The matter is closed. Lot of references do come up. How do I explain to you? నేను మాట్లాడేటప్పుడు వినాలి. స్పీకరు మాట్లాడేటప్పుడు కూడా వినను అంటే ఈ హౌస్ ఎట్లా నడుస్తుంది? How will the house run? You are a Floor Leader. With due respects to you, I am appealing to you. The matter is closed. ఒక అలవాటు చేసుకోండి. నేను మాట్లాడేటప్పుడు కూడా మీరు వినరు. నేను ఏమంటున్నానో వినరు. How will the

House come to order? What is this? There have been very clear directions from the Chair. ఇప్పటి వరకూ జరిగింది సంప్రదాయాలు, రూల్సు, డైరెక్షన్సు ప్రకారమే జరుగుతోంది. మీరు మాట్లాడేరు, మినిస్టరు గారు మాట్లాడేరు. Now the matter is closed.

( అంతరాయం)

నిన్న కూడా చెప్పడం జరిగింది. I have made it clear. ఎక్కడైనా ప్రొటోకాల్ వయొలేషన్సు ఉంటే, directions have been issued. ప్రొటోకాల్ గురించి జి.ఎ.డి. నుంచి తెప్పించి, గౌరవ సభ్యులకు సర్క్యులేట్ చేయడం జరుగుతుంది. Now whatever it is, that circular stands good. ఇంటర్‌ప్రెటేషన్సులో ఏదైనా ప్రాబ్లెం ఉంటే, please refer it to me. I will examine it.

శ్రీ చాడ వెంకట రెడ్డి : తెలంగాణా జిల్లాలలో 24,415 జనావాసాలకు గాను ...

మిస్టర్ స్పీకర్ : ప్రతిపక్షాలు ఏ నియోజకవర్గానికైనా వెళ్లి పార్టీ కార్యకలాపాలను జరుపుకోవచ్చు. yI have made it very clear. Kindly cooperate. There is nothing wrong in it. Please continue to do it if you want to do so. Nobody will stop you. " నాకు అవకాశం ఇవ్వండి, ఒకటి రెండు నిమిషాల్లో అయిపోతుంది'' అంటే ఎట్లా? హౌస్‌ను సక్రమంగా నడపవలసిన బాధ్యత నా మీద ఉంది. I have to run the House in such a way as laid down by rules and regulations.

## తెలంగాణా ప్రాంతానికి రక్షిత త్రాగు నీటి సరఫరా

ప్రశ్న నెం.33(7399 )

Sri Chada Venkat Reddy, G.Demudu (Chintapalli), P.Venkat Reddy (Munugodu), Shaik Nasar Vali (Vijayawada West), R.Ravindra Kumar (Devarakonda) and P.Venkateswarlu (Burgampahad) - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

a) The number of villages without protected water in Telangana districts; and
b) whether the Government have prepared any action plan to provide drinking water to all the villages in Telangana area, and
c) If so, the details thereof.

**MINISTER FOR RURAL WATER SUPPLY (SRI D.SRINIVAS):**

a) Out of 24415 habitations in 9 Telangana distrticts, 763 quality affected habitations were not getting protected water as on 1.4.2006.

b. & c) Projects have already been sanctioned in respect of 416 quality affected habitations during the current year and protected water has already been released in 153 habitations out of these 416 habitations so far. Remaining 347 quality affected habitations will be covered during next two years by utilising resources under various schemes.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మేము వేసిన ప్రశ్నకు సంబంధించి, తెలంగాణాలో ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్ గురించి అసెంబ్లీకి రాసి పంపించాము. దానిలో కొంత మార్పు జరిగినా ప్రశ్న రూపంలో వచ్చింది. అయినప్పటికీ తమ ద్వారా కోరేది, మంత్రి గారు సరైన సమాధానం చెప్పాలి. ప్రధానంగా నీటి నాణ్యత

లోపించిన 763 గ్రామాలలో ఫ్లోరోసిస్‌ను గుర్తించారా? పరిశుద్ధమైన నీరును అందించే ఆలోచన ఉందా? వారి సమాధానంలో 416 జనావాసాలకు ఈ సంవత్సరంలో మంజూరు చేశామని, ఇందులో 153 గ్రామాలకు ఇప్పటికే నీరు విడుదల చేశామని అన్నారు. మిగతా 347 గ్రామాలకు సంబంధించి వచ్చే 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. అయితే మా ఉద్దేశ్యం ఏమింటంటే, అసలు ప్రధానంగా చాలా జిల్లాలలో ముఖ్యంగా నల్గొండలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉందని కేంద్ర ప్రభుత్వమే గుర్తించింది. మరి ఆ పథకానికి ఎన్ని కోట్లు కేటాయించారు? ఎంత వరకూ పూర్తి అయింది? పూర్తి కావడానికి ఇంకా ఎన్ని కోట్లు అవసరం? చెప్పాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. దానికి ఎస్టిమేట్ ఏదైనా తయారు చేశారా? ఎప్పటిలోగా పూర్తి చేసి, ప్రజలకు నీరందిస్తారు? అలాగే ఇంకా మిగతా చోట్ల ఈ ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న తెలంగాణా జిల్లాలలో మంచి నీటి పథకాలకు సంబంధించినవి ఎప్పుడు చేపట్టేరు? మంజూరు చేసినవి ఎన్ని? పూర్తి చేసినవి ఎన్ని అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నలో మార్పు జరిగిందని అంటున్నారు, ఏ మార్పూ జరగనప్పటికీ, తెలంగాణాకు సంబంధించి హేబిటేషన్సు గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. 763 ఎఫెక్టెడ్ హేబిటేషన్సులో most of them అంటే 90 per cent of the brackish or fluoride water ఉన్నవే. వాటిలో 416కి డబ్బులు ఇచ్చేశాము. అవి ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 153 గ్రామాలకు ఇప్పటికే నీరు సప్లయి చేయడం జరిగింది. 347 హేబిటేషన్సుకి 2 సంవత్సరాలలో కంప్లీట్ చేస్తామని చెప్పడం జరిగింది. నల్గొండకు సంబంధించిన ఇష్యూలో 3 రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంటిచ్చారు. స్టేట్‌మెంట్‌ని పూర్తిగా చదివేరు. మొదట్లో పెద్ద ఎత్తున ప్రాజెక్ట్సు టెకప్ చేసి, 113 హేబిటేషన్సులో 95కి ఎలొకేషన్సు చేసిన తర్వాత గత ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చేక దానికి తక్కిన డబ్బు ఇచ్చి, 615 habitations were identified which are covered in addition to 113 habitations. Total 728 habitations were to be provided with safe drinking water. ఒక సీజన్ నుంచి ఆల్‌డీ నీరు ఇవ్వడం జరుగుతోంది. నల్గొండ జిల్లాలో చాలా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 2007 వరకూ 136 హేబిటేషన్సుకు అడిషనల్‌గా మంచినీరు ఇవ్వడం జరిగింది. ఫరదర్‌గా 138 హేబిటేషన్సుకు డిసెంబరు, 2007కి ఇస్తారు. 728 నీరు ఇవ్వవలసిన అవసరం ఉన్న వాటిలో 712 ఆల్‌రెడీ శాంక్షన్సులో కవర్ అయినాయి. మిగతా 16 హేబిటేషన్సుకి జూన్ 2008 నాటికి కంప్లీట్ చేస్తామని, నల్గొండ ఫ్లోరైడ్ యాక్షను ప్లాన్ కింద తెలియజేస్తున్నాను.

ఈ రోజు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్, ఒక్క తెలంగాణలోనే కాకుండా, మొత్తం రాష్ట్రంలో ముఖ్యంగా అనంతపురం, ప్రకాశం జిల్లాలు, తెలంగాణాలో జిల్లాలు ఉన్నాయి. వీటన్నిటి గురించి, పెద్ద ఎత్తున వరల్డ్ బ్యాంక్‌ను ట్యాప్ చేసి, ఇరిగేషన్ ప్రాజెక్ట్సు వస్తున్నాయి కనుక సర్ఫేస్ వాటర్‌ను మెయిన్ సోర్సుగా చేసి, ఆ వాటర్‌ను డ్రా చేసి, డ్రింకింగ్ వాటర్ సప్లయ్ చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నాము. I hope in another two years to come, quite a number of habitations will be taken care of.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గౌరవ మంత్రి గారు స్పెసిఫిక్‌గా నల్గొండకు ఎన్ని కోట్లు అదనంగా అవసరమనేది చెప్పాలి. మార్చి 2008కి పూర్తి చేస్తామని అన్నారు. స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పాల్సిన అవసరం +అఉంది. జలయజ్ఞం పేరుతో రూ.1 లక్ష కోట్లు ఖర్చు చేస్తామని గవర్నమెంటు చెబుతోంది. మేము అనేది,

కరీంనగరులో 340 కి ఫ్లోరైడ్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉంది, తండా విలేజెస్‌తో సహా. అన్నీ ఇన్‌క్లూడ్ అయినాయి. దానికి సంబంధించి టేకప్ చేస్తారా లేదా?

ఉ. 10.10

అట్లాగే అనేక స్కీములు ఉన్నాయి. అందువలన ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం, భూ యజ్ఞం మాదిరిగా త్రాగునీటి యజ్ఞం ఏదన్నా పెట్టుకుని రు. 5000 కోట్లు కేటాయించి ఫ్లోరైడ్ కంటెంట్‌కు సంబంధించి ఫ్లోరోసిస్‌తో బాధపడే గ్రామాలకు పరిశుద్ధమైన నీళ్లు అందించేదానికి పూనుకుంటారా, కరీంనగర్ స్కీము ఎప్పటివరకు చేసి, మంచినీరు ప్రొవైడ్ చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్‌: సార్, రు. 276 కోట్లతో నల్గొండ జిల్లాలో పనులు చేపట్టాము. అది కాకుండా వెంకట రెడ్డిగారు అడిగింది, ప్రశ్నలో లేనప్పటికీ జనరల్‌గా డ్రింకింగ్ వాటర్ అనేది ప్రధానమైన సమస్య కనుక జనరల్‌గా గవర్నమెంట్ ఆలోచన చెప్పాను. దానికి వారు మరల ఫర్‌దర్‌గా కేటాయించితే బాగుంటుందని ముఖ్యమంత్రి గారిని అడిగారు. ఏదైనా ఈ రాష్ట్రప్రభుత్వం కమిటెడ్‌గా ఉంది. రానున్న రెండు సంవత్సరాలలో దీనికి సంబంధించి, కావాలంటే ఈ అసెంబ్లీ సెషన్‌లోనే, 4 రోజుల లోపల ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని స్కీములు శాంక్షన్ చేసింది, ఎంత డబ్బు ఖర్చు పెట్టాము, ఏదన్నా సందర్భం వచ్చినపుడు అడగవచ్చు, నేను ఈ బడ్జెట్ సమాధానంలో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ ప్రభుత్వం ఏదైతే జలయజ్ఞంకు ముఖ్యమంత్రిగారు ప్రాధాన్యత ఇస్తున్నారో మంచినీటి సౌకర్యానికి అంతే ప్రాధాన్యత వహిస్తున్నారు. మీరు సలహాలు ఇంకా ఇవ్వండి. మంచి సలహాలు తప్పకుండా స్వీకరిస్తాము. ఏదైనా, డబ్బు తీసుకుని వచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను.

## కర్నూలు – కడప కాలువ పనులలో అవకతవకలు

ప్రశ్న నెం. 34(6827)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ కర్నూలు–కడప ( కెసి) కాలువ ఆధునికీకరణ పనులను, నిర్వహించడంలో అవకతవకలు చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా ?

ఆ నిఘా విభాగపు అధికారులు ఆధునికీకరణ పనులలో దర్యాప్తు నిర్వహించిన మీదట యాభైమంది సంబంధిత ఇంజనీర్లపై చర్య తీసుకోవలసింపదని నివేదిక ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి(శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః**

అ కెసి కాలువ ఆధునికీకరణ పనులను నిర్వహించడంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు 21 .2 . 2004 వ తేదీన వార్తాపత్రికలపై ప్రచురించిన ఆరోపణలపై , ప్రధాన పరిపాలన శాఖ ప్రభుత్వ ముఖ్య

కార్యదర్శి పదవీ రీత్యా నిఘా అమలు శాఖ డైరెక్టరు జనరలు తమంత తాముగా విచారణను చేపట్టి 28 .11 . 2006వ తేదీన నివేదికను సమర్పించారు .

ఆ అవునండీ . నిఘా శాఖ 52 మంది ఇంజనీర్లను గుర్తించి, వారిపై క్రమశిక్షణ చర్యను తీసుకోవలసిందిగా సిఫారసు చేసినది .

ఇ నిఘా శాఖ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది .

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది ఈ కర్నూలు, కడప కాలువగట్లు..........

MR. SPEAKER : Rajasekhar Garu, one minute. మీరు అడుగుతారా, రవీంద్రారెడ్డిగారు, వరదరాజులు రెడ్డిగారు వారు అడుగుతారా ? If you voluntary, then I will allow him, because they belong to that district. ఆ జిల్లాకు అవకాశం ఇస్తాను. మీరు మాట్లాడుతాను అంటే మాట్లాడండి . But any one of you has to speak.

( Sri D. Rajasekhar then assumed his seat, enabling Sri N. Varadarajulu Reddy to speak on the question)

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) : సార్, దీనిపైన గత అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది . కడప, కర్నూలు జిల్లాల్లో కెసి కెనాల్‌కు నాసిరకం పనులు జరిగాయని గతంలో ప్రశ్న వచ్చినపుడు దానిపై విచారణకు ఆదేశించారు . మేము అడుగుతున్నాము, నాసిరకం పనులు చేసిన తరువాత అధికారుల మీద చర్య తీసుకుంటే పనులు రెక్టిఫై కావు . నాసిరకం పనులు పనులు గానే ఉన్నాయి . నాసి రకం పనులతో బీటలు వచ్చిన చోట కొంత లైనింగ్ వేశారు . దీని వలన ప్రయోజనం ఏమిటి ? జపాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇచ్చిన డబ్బు వృధా అయింది . చర్యలు తీసుకుంటాము అన్నారు, ఇంతవరకు తీసుకోలేదు . 2004 లో ఈ సమస్య వచ్చినపుడు, ఇన్వెస్టిగేషన్‌కు ఇంత సమయం ఎందుకు పట్టింది ? నాసిరకం పనులు జరిగాయనేది నిర్ధారణ అయింది కదా ? నాసిరకం పనులు చేసినదానిని తొలగించి, కొత్త కంట్రాక్టర్లతో చేయించండి . ఇది అన్యాయం . నాసిరకం పనులు చేశారని ఉద్యోగుల మీద చర్యలు తీసుకుని కంట్రాక్టర్లను వదిలిపెట్టారు . కంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి . మేము ఆరోజు కూడా రిప్రజెంట్ చేశాము . ప్రభుత్వం తెచ్చిన వేల కోట్ల రూపాయలు, రాష్ట్రప్రభుత్వం ప్రజల నుండి పన్నులరూపంగా వసూలుచేసిన డబ్బు వృధా అయింది . నాసిరకం పనులు చేశారని ఇంజనీర్ల మీద యాక్షన్ తీసుకుంటే ఏమీ కాదు . ఎన్ని ప్యాకేజ్‌లలో పనులు నాసిరకంగా ఉన్నాయని గుర్తించడం జరిగింది ? దానిపై విజిలెన్స్ సెల్ పెట్టమని చెబుతున్నారు . చాలా అవకతవకలు రిగాయి . ఏ ఏ ప్రాజెక్టులలో ఎక్కడ నాసిరకం పనులు జరిగాయనేది మంత్రిగారిని చెప్పమనండి . రిపోర్టు వచ్చి చాలాకాలం అయింది . దీనిపై చర్యలు ఎప్పటిలోగా తీసుకుంటారు ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆధునీకరణ 1999 లో ప్రారంభం అయింది . 2004 లో వార్తాపత్రికలలో ఈ కథనం వచ్చేనాటికి సుమారు 80 శాతం పనులు పూర్తి అయినాయి . అప్పటివరకు అనగా 2006 వరకు ప్యాకేజ్ పనులు దాదాపు పూర్తి కాబడే దశలో ఉన్నాయి . ఇందులో కెసి సెల్ లెంగ్త్ 305, డిస్ట్రిబ్యూటరీల లెంగ్త్ 800 కిలోమీటర్లు, మొత్తం 1100 కిలోమీటర్లు కల దీంట్లో

గత నవంబరులో నిఘాశాఖ ప్రభుత్వానికి ఒక నివేదిక కాపీ పంపింది . ప్రస్తుతం 2003 లో ఉన్న నియమ నిబంధనలకు అనుగుణంగా ఈ రిపోర్టు కమీషనర్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా వస్తే తప్ప పరిశీలించడానికి అర్హత ఉండదు . ప్రాధమిక నివేదిక రెండు మాసాల క్రితం వచ్చింది . గత రెండు సంవత్సరాలలో అనేక విచారణలు దీనిపై జరిగాయి . 11 కిలోమీటర్లలో 22 కిలోమీటర్లు నిడివి కల కాలువ లైనింగ్ మళ్లీ మరమ్మతు చేయాలనే విధంగా రిపోర్టులో ఉంది . దానికి సంబంధించి 52 మంది ఇంజనీర్లు బాధ్యత వహించాలని నిఘా శాఖ పేర్కొంది . కమీషనర్, విజిలెన్స్ ండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ నుండి రిపోర్టు వచ్చిన తరువాత దానిపైన చర్యలు చేపట్టడం, కావలసిన రిపేర్లు చేయడానికి ప్రభుత్వం సన్నాహం చేస్తుంది . ఇందులో ప్యాకేజ్‌లపై 1999 నుండి 2004 వరకు జరిగిన తప్పులపై రిపోర్టు వచ్చింది . రెండు సంవత్సరాలలో రిపేర్లు చేయించడానికి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నుండి అధికారికంగా లేఖ కూడా రాలేదు . అయినప్పటికీ అక్కడక్కడ, ఎక్కడయితే ఈ రిపేర్స్ చేయాల్సి ఉందో ఆ పనుల గురించి ఆదేశాలు ఇచ్చాము . ప్యాకేజ్ నెం . 5 లో 2 . 166 కిలోమీటర్లు, ప్యాకేజ్ నెం . 6 లో 2 .48 కిలోమీటర్లు ప్యాకేజ్ నెం . 7 లో ఏ పొరబాట్లు లేవు . ప్యాకేజ్ 13 లో వెర్టికల్ క్రాక్స్ గమనించి రిపేర్స్ చేయించడం, ప్యాకేజ్ ఎల్ఎసిబి . 4 లో 8 కిలోమీటర్లు, ఎల్ఎసిబి 17 లో 3 కిలోమీటర్లు, ఎల్ఎసిబి 13 ఎ లో 4 కిలోమీటరు, ఎల్ఎసిబి 22 లో 4 కిలోమీటర్లు నిడివి కల కాలువ రిపేర్స్ చేయాల్సిన అవసరం ఉంది . దానికి ఆదేశాలు ఇచ్చాము . కాంట్రాక్టర్లుకు ఇవ్వాల్సిన చివరి పేమెంట్ నిలుపుదల చేశాము . ఈ విధమైన కార్యక్రమాలలో ఏ పొరబాట్లు జరగకుండా తుది నివేదిక అధికారికంగా వచ్చిన తరువాత అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది . రిపేర్లు ఇప్పటికే ప్రారంభించాము కాబట్టి ఆందోళన అవసరం లేదని తెలియజేస్తున్నాను .

( గౌరవసభ్యుడు శ్రీ దేవినేని రాజశేఖర్ తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు )

MR. SPEAKER : There will not be more supplementaries. I already told you. Now, Varadarajulu Reddy Garu, you have to ask only single supplementary.

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి : సార్, దీంట్లో కంట్రాక్టరు పనులు అర్థాంతరంగా వదిలి వేసుకుని వెళ్లారు . ఆ కాంట్రాక్టర్ల పేర్లు ఏమిటి ? ఇందులో కండలేరు, కెసి కెనాల్, అన్నమయ్య ప్రాజెక్టు, బుగ్గవంక ప్రాజెక్టు కంట్రాక్టర్లు తిన్నారు . నాసిరకం పనులు చేశారు . నాసిరకం పనులు జరిగిన చోట్ల లై నింగ్ పనులు పూర్తిచేస్తారా ?
ఉ.10.10

నాసి రకం పనులు జరిగిపోయాయి. వారు డబ్బులు తినేసి పోయారు. తెలుగుదేశం హయాంలో పనులు జరిగాయి. ఆ కాంట్రాక్టర్లను వారు వెనకేసుకుని వచ్చారు. మొత్తం ప్రాజక్ట్ కొట్టుకునిపోయింది సర్.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు పనుల క్వాలిటీ బాగోలేదని అన్నారు కదా, వాటిని రెక్టిఫై చేయించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మొత్తం 1100 కిలో మీటర్ల పొడవు గల కాలువల లైనింగ్‌కు సంబంధించి, నిఘా విభాగం ద్వారా అందిన సమాచారం మేరకు 22 కిలో మీటర్ల మేరకు మళ్లీ లైనింగ్ చేయవలసిన అవసరం వుందని వచ్చింది. దాని మీద చర్యలు తీసుకుంటున్నాము. ఇక క్రాక్స్ విషయంలో

దానిని రిపేర్ చేయించడానికి చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా ఇందుకు బాధ్యులైన నిర్మాణ సంస్థలైన మెసర్స్ ప్రసాద్ అండ్ కంపెనీ, మెహతా ఇన్‌ఫ్రా లిమిటెడ్, జె.ఎస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్, శ్రీనివాసా కన్‌స్ట్రక్షన్స్, జె.కె. కన్‌స్ట్రక్షన్స్, జి.వెంకట రెడ్డి అండ్ కంపెనీ, జె.ఎస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్, ఈ రకంగా ఏజెన్సీలు వున్నాయి. వారు రిపేర్ చేయవలసిన అవసరం వుంది. వారికి ఆదేశాలు కూడా ఇచ్చాము. వారికి లాస్ట్ బిల్స్‌ను నిలుపుదల చేసాము.

MR. SPEAKER : Question Nos.35(7179) and 36(6880) have been postponed at the request of the Members.

## కడప జిల్లాలో యురేనియం ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం.37(6973)

సర్వశ్రీ పి.కేశవ్(ఉరవకొండ), ఎ.ఉమా మాధవ రెడ్డి (భువనగిరి), ఎన్.అమరనాధ రెడ్డి (పుంగనూరు), ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు), నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు), సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) – గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) కడప జిల్లాలో యురేనియం ప్రాజక్ట్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందా ?

(ఆ) ప్రజలు భీతిల్లి, సదరు ప్రాజక్ట్‌పై ఆందోళనకు దిగుతున్న విషయం వాస్తవమేనా ?

(ఇ) దీనివల్ల చేకూరే ప్రయోజనాల వివరాలు, సదరు యురేనియం ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్యానికి సంబంధించి ఎదురయ్యే ఇబ్బందులేమిటి ? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి ?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి ( శ్రీ ఎస్.విజయరామరాజు ):**

(అ) లేదండీ. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజక్ట్‌ను ప్రతిపాదించలేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి యునేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కడప జిల్లాలో యురేనియం లోహం మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

(ఆ) 10-09-2006 తేదీన బహిరంగ విచారణను నిర్వహించడం జరిగింది. బహిరంగ విచారణలో స్పందన అనుకూలంగా వుంది. కొంతమంది వ్యక్తులు వెలిబుచ్చిన ఆందోళనలను ప్రాజక్ట్ ప్రతిపాదకుడు, రెగ్యులేటరీ అధికారులు పరిశీలనలోకి తీసుకోవడం జరుగుతుంది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈ ప్రాజక్ట్ ఏర్పాటుకు అనుమతిని ఇంకా జారీ చేయలేదు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ 14-9-2006 తేదీన జారీ చేసిన 2006, పర్యావరణ ప్రభావాల మదింపు (ఇఐఎ) ప్రకటన క్రింద జారీ చేసిన నిబంధనల ప్రకారం, కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నుండి పర్యావరణ అనుమతిని పొందవలసిందిగా ప్రాజక్ట్‌ను ప్రతిపాదించిన వ్యక్తికి దరఖాస్తును తిరిగి పంపడం జరిగింది. ప్రాజక్ట్‌కు అనుమతిని జారీ చేయడానికి ముందుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈ ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. 1962, ఆటమిక్ ఎనర్జీ చట్టంలోని నిబంధనల క్రింద ఆ చట్టం క్రింద చేసిన

నియమావళి వర్తించే రేడియో యాక్టివ్ వ్యర్థాలు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్ర మండలి పరిధి క్రిందకు రావు. ఆటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు వాటిని క్రమబద్ధీకరిస్తుంది.

శ్రీ పి.కేశవ్ : స్పీకర్ సర్, మంత్రిగారు సమాధానం చెబుతూ, కడప జిల్లాలోని ముఖ్యమంత్రి గారి నియోజక వర్గంలో ఈ యురేనియం ప్రాజక్ట్ ఏర్పాటు చేయడానికి ఎటువంటి అభ్యంతరాలూ లేవు, కొద్దిమంది మాత్రమే అభ్యంతరాలు వ్యక్తం చేసారని అన్నారు. 10-09-2006 నాడు బహిరంగ విచారణ జరిగిందని అన్నారు. ఆ రోజున పత్రికలలో పతాక శీర్షికన దీని మీద వార్తలొచ్చాయి. పత్రికలలో వచ్చేది నమ్మవలసిన అవసరం లేదనే ఆలోచన ప్రభుత్వానికి వుండవచ్చును. కాని మాకున్న సమాచారం ఏమిటంటే, మా గొంతు నొక్కేసారనేది అక్కడి ప్రజల అభిప్రాయం.

ఏ గ్రామాలు నష్టపోతున్నాయో, ఆ గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు కాకుండా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన వ్యక్తుల నుండి ప్రజాభిప్రాయం సేకరించారనేది ఒకటి వినవచ్చింది. పౌర హక్కుల నేతలు కాని, ఇతర ప్రజా సంఘాల నాయకులు కాని, వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వలేదని స్పష్టంగా చెప్పారు. ఈ రోజున ఈ ప్రాజక్ట్‌ను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తే, దీనిని అడ్డుకొనే పరిస్థితులలో ఎవరూ లేరు. బాధిత గ్రామాల ప్రజలను ఎడ్యుకేట్ చేసి, సరియైన విధంగా సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఆ తరువాత దాని మీద జరిగిన ఆందోళనల మీద ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ, నాకు ఓట్లు వేసిన వారికి నేను అన్యాయం చేస్తానా అని అన్నారు. వారు అన్యాయం చేస్తున్నారా లేదా అనేది మేము చెప్పడం లేదు.

ఎందుకంటే ముఖ్యమంత్రి గారు గతంలో ఇదే యురేనియం ప్రాజక్ట్ నల్గొండ జిల్లాలో చేపట్టే సందర్భంలో ఆ ప్రాజక్ట్‌ను గురించి మాట్లాడుతూ, ఒక స్పెషల్ న్యూస్ ఆర్టికల్‌ను వ్రాసారు. ఆయన చాలా ఎక్సలెంట్‌గా వ్రాసారు. ఈ ప్రాజక్ట్ వల్ల పర్యావరణానికి ఏ రకంగా నష్టం జరుగుతుందని, వ్యక్తులకు ఎట్లా నష్టం జరుగుతుందని, ఒక డాక్టరుగా చాలా బాగా వ్రాసారు. Sir, I will read the same for the convenience of the House. Sir, it says " it is foolish and criminal to take this at the face value and it is precisely for this reason that the Chief Minister of Meghalaya had recently constituted a High Level Committee to go into the details of similar Uranium Project in the State." ఫూలిష్ అండ్ క్రిమినల్ ' అనేవి చాలా ప్రిసైజ్ అండ్ యాప్ట్ వర్డ్స్. ఆనాటి ప్రభుత్వం మీద వారు చేసిన రిమార్క్స్. మనకు వున్న సమాచారం ప్రకారం, 100 కె.జి.లు బయటకు తీస్తే అందులో 4 గ్రాములు వచ్చే అవకాశం వుంది. వరల్డ్ స్టాండర్డ్స్ 10 నుంచి 16 శాతం వున్న నేపద్యంలో, ఇది ఎకనామికల్‌గా వయబుల్ కాదని అంటున్నారు. ఇది ఎకనమికల్లీ వయబుల్ అవునా, కాదా అనేది అనవసరం. ప్రస్తుతం మన ముందున్న సమస్య, మన రాష్ట్రానికి, మరీ ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో జరిగే నష్టం ఏమిటనేదే. జార్ఖండ్ రాష్ట్రంలో జాదుగూడలో జరిగిన అనుభవాలను మనం పరిగణనలోకి తీసుకుంటే, ప్రతి 1000 మంది పిల్లలలో 6 మంది అంగవైకల్యంతో పుట్టవచ్చునని నేషనల్ యావరేజ్‌గా తీసుకుంటే, 60 మంది పుట్టినట్లుగా రిపోర్టు వుంది. టి.బి. నేషనల్ యావరేజ్ మీద 100 శాతం ఎక్కువగా వుంది. సిలికాసిస్ డస్ట్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. అది దాదాపుగా నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువగా వుంది. దానితోపాటుగా కాన్సర్ చాలా ఎక్కువగా ప్రబలే అవకాశం వుంది. వంధత్వం, అంటే పిల్లలు పుట్టని కపుల్స్ ఎక్కువగా వున్నారు. ఇవి జార్ఖండ్‌లో జాదుగూడాలో మనకు ఎదురైన అనుభవాలను మన ఎక్స్‌పర్ట్‌లు నివేదికలో పేర్కొన్న విషయాలు ఇవి.

ఈ నేపథ్యంలో మనకు ప్రధానమైన సమస్య ఎక్కడొస్తుందంటే, రోజుకి 3000 టన్నులు బయటకు తీస్తుంటే, అందులో సేకరించేది 20, 30 టన్నులు మాత్రమే. మిగిలిన 2,970 టన్నులను మనం వేస్ట్‌గా డంప్ చేస్తున్నాము. ఈ డంప్‌లో 14 రకాల అణు ధార్మికత కలిగిన పదార్థాలు వుంటున్నాయి. వీటి స్టోరేజ్ కోసం టెయిలింగ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. ఆ టెయిలింగ్స్ కూడా ప్రపంచ వ్యాప్తంగా చాలా ఎక్కువ జాగ్రత్తలు తీసుకున్న ప్రదేశాలలో కూడా ఆల్టర్‌నేటివ్ ప్లేసెస్‌లో బ్రీచ్ అయిన సందర్భాలు వున్నాయి. అటువంటిది ఇక్కడ ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో చెప్పడం లేదు.

కొట్టాల అనే గ్రామం, ఆ చుట్టు ప్రక్కల వున్న ప్రాంతాలలో హయ్యెస్ట్ కంటూర్‌లో వుందనేది ఎస్టాబ్లిష్ అయింది. రోజుకు 3000 టన్నులు అంటే సంవత్సరానికి లక్ష టన్నులు డంప్ చేస్తే, ఆ లక్ష టన్నులలో 14, 15 రకాలైన అణు ధార్మిక పదార్థాలు వున్నపుడు, వర్షాలు కురిసి, ఆ డంప్ లోని అణు ధార్మిక పదార్థాలు భూమిలోనికి చేరి నీరు కంటామినేట్ అవుతుంది. క్రింద పాపాగ్ని నది నుంచి, నెల్లూరు జిల్లాలోని పెన్నా నది వరకూ కంటామినేట్ అయ్యే అవకాశం వుంది.

నేను సైంటిఫిక్ అని అనను కాని, అక్కడ అనేక మంది వ్యక్తులు, ప్రజా సంఘాల వారు చెప్పిన విషయాలు చాలా లాజికల్‌గానూ, చాలా అనుమానాలను రేకెత్తించేవిగానూ వుండి, వాటిని నివృత్తి చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకుంటోంది, అసలు ఎందుకు అటువంటి సందర్భాలలో అనుమతించాల్సి వచ్చిందనేది ప్రభుత్వం చెప్పాలి.

శ్రీ ఎస్.విజయరామరాజు : సర్, గౌరవ సభ్యులు ఇదేదో స్టేట్ గవర్నమెంట్ ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. కాని స్టేట్ గవర్నమెంట్ కాదు. కేంద్ర ప్రభుత్వం యొక్క యురేనియమ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతిపాదించినది. ఇదింకా చాలా ప్రాథమిక దశలో వుంది. This is still in the preliminary stage. The matter is still pending with Ministry of Environment and Forests, Government of India. వారు క్షుణ్ణంగా పరిశీలించి, ఆటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ కమిటీ వారి పరిశీలన కోసం తీసుకువెళతారు. వారు ఇందులో వున్న లాభాలూ, నష్టాలూ బ్యారీజు వేసుకుని, అప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ అనుమతిని కోరతారు. మనం అప్పుడు దానిని పరిశీలిస్తాము.
ఉ. 10.30

10.9.06న కలెక్టర్ కృష్ణబాబుగారి ఆధ్వర్యంలో చేశారు. కొంత మంది దీనికి అనుకూలంగా చెప్పారు. కొంత మంది వ్యతిరేకంగా చెప్పారు. అక్కడ రెగ్యులేటరీ కమిటీని పంపించడం జరిగింది. వారు క్షుణ్ణంగా పరిశీలించి చేస్తారు. అది ప్రాథమిక దశలో ఉంది. వచ్చిన తరువాత తప్పకుండా చేస్తాము. ఒకవేళ ఎటువంటి హాని అయినా కల్పిస్తుందని అంటే దానికి అనుమతి ఇవ్వము.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, తమరు కూర్చోమంటే కూర్చుంటాను. సింగిల్ పర్సన్ సప్లిమెంటరీ అని ఒకసారి తమరే అన్నట్లు గుర్తుంది. I would always respect your word and at any time you can give us direction. మంత్రిగారు ఏమి చెప్పారంటే చాలా ప్రైమరీ స్టేజ్‌లో ఉందన్నారు. Definitely, it is not in the primary stage. The Uranium Corporation of India has decided to go ahead with the project. They have taken the concurrence of the Central Government and they have asked the State Government to acquire the land. They have already drawn money of

Rs.13-00 crores for land acquisition and they have written letter to the Central Government for land acquisition.ఇంత జరుగుతున్నా ఇంకా ప్రాథమిక దశలోఉందని ప్రజలను మభ్యపెట్టే స్థితిలో చెబితే సంతోషమే. కానీ శాసనసభను మభ్య పెట్టడం సరయినది కాదు. ఈ రోజు ప్రాజెక్ట్ మంచిదా, కాదా అనేది శాసనసభలో వివరించమనండి, లేదంటే, లాభాలో, నష్టాలో వివరించమనండి. జాదూగూడలో ఏమి జరిగిందో చెప్పమనండి. మేము గుడ్డిగా అపోజ్ చేయడం లేదు. Yes, there are certain national interests involved in it. మేము కాదనడం లేదు.

MR. SPEAKER: Let me add one thing. The Minister has said that the matter is pending with the Government of India and after that it will come to the State Government. Based on that, if you may add any further question.

శ్రీ పి. కేశవ్: డెఫనెట్‌గా నేను చెప్పేదేమంటే, రాయలసీమవాసిగా, మా ఆందోళనను వ్యక్తం చేస్తున్నాము. ల్యాండ్ అక్విజిషన్ ప్రాసెస్ ప్రారంభమయింది. సెంట్రల్ గవర్నమెంట్‌తో పెండింగ్‌అనేది సత్యదూరమయిన విషయం. The crux of the issue lies in the public hearing. తనకు కావలసిన నలుగురు మనుషులతో చెప్పించుకుంటే పబ్లిక్ హియరింగ్ అయింది. అయినా ఏమీ జరగలేదని అనమంటే శాసనసభను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. You have to come to our rescue.. ఇక్కడ నీరు మూడు వేల టన్నులు ప్రతి రోజు బయటకు తీసుకురావాలి. నీరు ఎక్కడి నుండి తీసుకువస్తారంటే, చిత్రావతిలో నీరు ఎంత ఉందో చెప్పవలసిన అవసరం లేదు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారికి అనుభవం ఉంది. గ్రౌండ్ వాటర్ మరింత తగ్గే ప్రమాదం ఉంది. రకరకాల ఆందోళనలు ఉన్నాయి. దీని మీద చెప్పమంటే ఐదు గంటల సెషన్ పెట్టినా కూడా ప్రజలలో అనుమానం ఉంటుంది. దయచేసి ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమనండి. మేము అపోజ్ చేయడం లేదు. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమని కోరుతున్నాము. .

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: గౌరవ సభ్యులు పయ్యావుల కేశవ్ గారికి రాయలసీమ అంటే, పులివెందుల తాలూకా అంటే మరీ ఎంత ప్రేమో తెలుస్తోంది. ఇప్పుడే తెలుస్తోంది అధ్యక్షా. వారికి పులివెందుల అంటే ప్రేమ. ఆయనకే కాదు. నాగం జనార్ధనరెడ్డిగారికి ఎక్కువే. నేను పులివెందుల శాసనసభ్యుడిగా 1978లో వచ్చాను. అప్పటి నుండి ఈ రోజు వరకూ 30 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా, శాసనసభ్యుడిగా అక్కడి నుండే ఉన్నాను. వారు చెప్పే రెండు, మూడు గ్రామాలూ దాదాపు కాంగ్రెస్ పార్టీకే ఏకగ్రీవంగా ఓట్లు వేసే గ్రామాలు. కావాలంటే గత 30 సంవత్సరాలు చూసుకోమనండి.

( గౌరవ సభ్యులు డా.ఎన్. జనార్ధనరెడ్డి '' వారు వేసినా వేయకున్నా మనం పూర్తిగా వేయిస్తాము'' అని అన్నారు. )

వారు ఆ విధంగా అనుకుంటారు. ఎందుకంటే, వారందరూ ఆ విధంగా చేసే వారు కాబట్టి దేశంలో అందరూ ఆ విధంగా చేస్తారని అనుకుంటారు.

ఏదైనా మంచి కార్యక్రమం జరగడానికి కేంద్ర ప్రభుత్వం నుండి రు.1,000 కోట్లు వచ్చే అవకాశం ఉంటే అటువంటి మంచి ప్రాజెక్ట్ తీసుకువచ్చే కార్యక్రమాలు మేము చేస్తూ ఉంటే పాపం, కొంత మంది I do not say that they are opposed to the project but just for the sake of opposition కొంత

ప్రాపర్ సమాచారం లేకో, మరో కారణం వల్లనో కొంత మంది పర్యావరణానికి సంబంధించిన విపరీతమైన ప్రేమికులు ఉంటారు. అటు నర్మద ప్రాజెక్ట్ వచ్చినా కుడా అడ్డుకుంటారు. అటువంటి వారు ఆగ్రామాల్లో పబ్లిక్ హియరింగ్ జరిగినప్పుడు 10, 20 మంది ఆ గ్రామానికి సంబంధించిన వారు ఏ ఒక్కరూ వ్యతిరేకంగా మాట్లాడలేదు. బయటి నుండి వచ్చిన వారు వ్యతిరేకంగా మాట్లాడారు. వారు ఏ కారణాలు వ్యక్తపరచారో వాటికి జవాబు చెప్పడం జరిగింది. నేను ఒక్కటే అడుగుతున్నాను, ఆయా గ్రామాలలో వారికి ఏ కొంచెమూ ఇబ్బంది ఉన్నా ఈ రోజు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను ముఖ్యమంత్రిగా ఉండగా ఎంత చిన్న ఇబ్బంది అయినా జరగడానికి అవకాశం ఇస్తానా? వారందరికి అటువంటి కాన్ఫిడెన్స్ ఉంది కాబట్టి బయట నుండి ఎవరు ఎంత ప్రయత్నం చేసినా ఏ ఒక్కరి మాట వారు వినలేదు. ఆ గ్రామాలకు సంబంధించిన యాక్టివిస్ట్సని, యువకులని వారు చెప్పిన జాదుగూడ మైన్స్‌కి పంపించడం జరిగింది. అక్కడ ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారో కూలంకషంగా చర్చించి చేశారు. వారందరూ చాలా సంతోషంగా ఉన్నారు.

ఏ ఒక్క పొరపాటు జరగకుండా పర్యావరణానికి సంబంధించి ప్రతి విషయంలో పూర్తి జాగ్రత్త తీసుకునే కార్యక్రమాలు జరుగుతున్నాయి. The Uranium Corporation of India is not a private concern. 100% shares are held by the Government of India. షేర్ హోల్డర్స్ పూర్తిగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియానే. దీనికి సంబంధించిన క్లియరెన్స్ మాగ్జిమమ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వవలసి వస్తుంది. ఓవరాల్ క్లియరెన్స్ ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో ఏ ఒక్కరికి , స్థానికంగా ఏ ఇబ్బందులు జరగకుండా ఉండే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానిది అయినప్పుడు ఏ ఒక్కరూ దీనికి భయపడవలసిన అవసరం లేదు. భయపడే పని లేదు. అవకాశం ఉంటే యురేనియం మైనింగే కాదు. ఆటోమిక్ పవర్ ప్లాంట్ ఈ రోజు శ్రీకాకుళంలో ఎక్కడో పెట్టమంటే అక్కడ స్థానికుల నుండి అభ్యంతరం వస్తోందని అంటున్నారు. అసలు ఆటోమిక్ పవర్ ప్లాంట్‌కి నీటి సమస్య ఉంటుంది. అటువంటి సమస్యలు లేకుండా ఉండి మిగిలిన పరిస్థితులు అనుకూలిస్తే, ఆటోమిక్ పవర్ ప్లాంట్ ఇక్కడే పెట్టడానికి I will be the first person to support.దీనిలో ఏ విధంగా ఆలోచన చేయవలసిన అవసరం లేదు. రు.1,000 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యురేనియం కార్పొరేషన్ వారు చేయబోతున్నారు. దానివల్ల ఉద్యోగావకాశాలు వస్తాయి. ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

అటువంటి కార్యక్రమం వల్ల స్థానికులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. పులివెందులలో ఇటువంటి కార్యక్రమం ఏ ఒక్కటి జరిగినా మిగిలిన వారందరికి మార్గదర్శకంగా ఉండాలనేదే నా తపన. మొన్ననే నాగం జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి ఎక్కడెక్కడో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, దానిని వ్యతిరేకించే పద్ధతిలో వారు మాట్లాడారు. లిఫ్ట్ ఇరిగేషనే కాదు. పులివెందులలో ఫ్లో ఇరిగేషన్‌ని కూడా మైక్రో ఇరిగేషన్‌గా పెట్టే ఏర్పాటు చేస్తున్నారు. మీకు ఫ్లో ఇరిగేషన్ తీసుకుంటున్నారని మీరు ఆవేశం, ఆందోళన పడకండి. మైక్రో ఇరిగేషన్ వల్ల. జరిగే మేలు ముందు పులివెందులలో జరిపించి చూపిస్తే బాగుంటుందని పులివెందులలో ఉన్న మొత్తం ఇరిగేషన్ ఏ మేరకు రాగలుగుతుందో అదంతా మైక్రో ఇరిగేషన్‌గా పెట్టించి, ఆ మైక్రో ఇరిగషన్ వచ్చేవరకూ మిగిలిన చోట్ల ఏ ఆందోళన పడకుండా ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండాలని, I want to make Pulivendula as a role model. అలాగే మొన్న విజయవాడలో వెళితే వాటర్ మీటర్స్ గురించి ఒక సమస్యను తీసుకువచ్చారు. పులివెందుల మున్సిపాలిటీలో వాటర్ మీటర్స్ పెట్టేకార్యక్రమం ముందు చేసి నూటికి నూరు శాతం అన్ని ఇళ్లకి నీరు కొళాయిల ద్వారా ఇప్పించే కార్యక్రమం ఏర్పాటు

చేసి,వాటర్ మీటర్స్ పెట్టే ఏర్పాటు చేస్తే , అక్కడ ఏ విధంగానూ ప్రజలు ఇబ్బంది పడలేదు. మిగిలిన వారందరూ కూడా వాటర్ మీటర్స్‌కావాలని చెప్పే పరిస్థితి చేయాలనేదే నా తపన.

ఉ.10.40

నా పైన పూర్తిగా అచంచలైన విశ్వాసం ఉన్న ప్రజలకు, వారికి కావాల్సిన విధంగా మేలు జరిపింపజేసి, ఆ రోల్ మెడల్‌ని చూసి, మిగిలిన వారందరూ మరో విధంగా అపోహపడకుండా చేసే ప్రయత్నాన్ని, మీరు అభినందించండి. పులివెందల ప్రజలపైన మీకున్న అపారమైన ప్రేమకు, అనురాగానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

## దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు

ప్రశ్న నెం.38(7020)

Sri D. Sridhar Babu (Manthani), T. Jeevan Reddy (Jagityal), J. Rathnakar Rao (Buggaram) - Will the Minister for Rural Development, Rural Water Supply and Employment Generation be pleased to state:

(a) Whether it is a fact that the State Government differs with the Central Government with regard to the percentage of poor people in Andhra Pradesh;
(b) If so, the reasons therefor; and
© Whether it is also a fact that the union government allocates funds for the Rural Welfare Programmes on the basis of number of families below the poverty line?

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D. SRINIVAS):**

(a) Yes, sir.
(b) The Government of India is contesting the Government of India's estimation of poverty based on 55th round of National Sample Survey Organization, which estimated poverty in Andhra Pradesh at 15.77% in 1999-2000. The Andhra Pradesh Government contested the methodology and changes in the questionnaire used in 55th round of National Sample Survey Organization.
© Yes, sir.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

MR. SPEAKER: The Chief Minister has responded to your queries. That is enough and that is fine.

(Interruptions)

The matter is over, kindly cooperate. You have lot of opportunities.

SRI D. SRIDHAR BABU: Sir, you have given enough time for those people.

(Interruptions)

MR. SPEAKER: It is over Keshav Garu. After a long gap you have come today and you have made your presence felt. Now, leave it there.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. పేదరికానికి సంబంధించినది. ఈ రోజు పేదరికాన్ని ఏ విధంగా డిఫైన్ చేస్తున్నారు. Ministry of Rural Development కానీ, Planning Commission కానీ పేదరికాన్ని ఏవిధంగా నిర్వచించారు. ఆ డెఫినిషన్‌లో మన రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యను, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్య ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పావర్టీ సెన్‌సెస్ ఏవైతే ఉన్నాయో, తిరిగి వాటిని పరిశీలన చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు చేయాలని ఎన్.ఎస్.ఎస్. స్యాంపుల్ సర్వే స్టాటిస్టిక్స్ ఇచ్చింది. అవి తప్పుల తడకలుగా ఉన్నాయి. ప్లానింగ్ కమీషన్, దీన్ని ఆధారంగా తీసుకోవద్దని స్ట్రాంగ్ ప్రొటెస్ట్ చెప్పడం జరిగింది. దీనికి గాను రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈనాడు, సివిల్ సప్లైస్ ద్వారా పి.డి.ఎస్. సిస్టమ్ ద్వారా రూ.500 నుండి 600 కోట్ల వరకు వచ్చే లబ్ది పోయే అవకాశం ఉంది. దీనిని అడ్డుకట్టుకోవాలని ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. పావర్టీ గురించి చాలా సుధీర్ఘమైన ఆలోచన చేయాల్సి ఉంది. పావర్టీ గురించి బాగా ఆలోచించండి. పార్లమెంట్‌లో గౌరవ మంత్రి గారు పావర్టీ లైన్ డెఫినిషన్ చెపుతూ per capita consumption expenditure ఏదైతే ఉందో - What is needed to attain minimum amount of calorie intake, out of food requirement, food consumption along with the minimum amount on food expenditure and non-food expenditure such as clothing, shelter, transport and ten other things. This is the methodology, which has been established by the Lakhadawala Committee and subsequent Registrar General of India కూడా ఈ కమిటి రికమండేషన్స్ ద్వారా ఈనాడు తీసుకొంటే పావర్టి డెఫినిషన్‌కి 2400 కిలో క్యాలరీలు రూరల్ ఏరియాల్లో తీసుకొన్నా, పర్ క్యాపిటా కన్‌సంప్షన్, 2100గా అర్బన్ ఏరియాస్ తీసుకొన్నా, ఎంత వరకు వర్కౌవుట్ అవుతుందంటే, ప్రతి మనిషికి 11 రూపాయలుగా వర్కౌవుట్ అవుతుంది. ఈనాటి ప్రపంచంలో ఈ 11 రూపాయలు సరిపోదు. దీనిని పునః పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. దీని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా నొప్పి చెప్పాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. పది శాతం వరకే పేదరికం ఉందని ప్లానింగ్ కమీషన్ వారు చెపుతుంటే, చాలా బాధగా ఉంది. ఎమినెంట్ ఎకానమిస్టులు కూడా ఈ విషయాలను కోట్ చేయడం జరిగింది.

I would like to quote one eminent economist viz., J.R. Mehata. "The official poverty line in their survey index is 89.4% of the population of India. We are not able to afford 2400 kilocalorie per capita. This is how there is lot of discrepancy. What we are indicating and what the Planning Commission of India is taking into account? What is the basic index that they are taking into account and what is the basic input that they are taking from the state government? There are lots of variables, which have to be taken into account while deciding the poverty. We are going to lose so much of amount, which

would be accrued by the state government from the central government. I would like to put few queries.

ఇది చాలా కూలంకషంగా చర్చించాల్సిన అంశం. ఎందుకంటే చాలా ఇబ్బంది పడే అవకాశం ఉంది. మన రాష్ట్రంలోనే 50 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని వరల్డ్ బ్యాంకు రిపోర్టు తెలియజేసింది. అటువంటి రిపోర్టుని మనం పరిగణలోకి తీసుకోలేదు. ప్లానింగ్ కమీషన్ పది శాతం అంటోంది. కేవలం పి.డి.ఎస్.కి సంబంధించిందే కాక, అనేకమైన Rural poverty alleviation programmes కి కూడా మనం దూరమయ్యే అవకాశం ఉంది. దీనిని గమనించాల్సిన అవశరం ఉంది. This is a very important issue. As I ఈ మధ్య రాష్ట్రంలో పేదల సంఖ్య నిర్ధారించడానికి తాజాగా ఏమైనా సర్వే చేశారా? చేస్తే ఆ వివరాలు తెలియజేయాలి. 'ఇందిరా క్రాంతి పథం' ఈ ప్రాజక్టు ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం, పేదరికాన్ని మనం అనలైజ్ చేశాము. ఆ పేదరిక IKP ద్వారా, రాష్ట్రంలో పేదరిక వివరాలు ఏమిటి, దీనిని గురించి కొద్దిగా తెలియజేయాలి. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను బి.పి.ఎల్.గా నిర్ధారించడానికి ఏవైనా ప్రమాణాలు పాటిస్తున్నారా? పాటిస్తుంటే, ఏ పద్ధతులను వారు అవలంభిస్తున్నారు. వాస్తవ పరిస్థితుల ఆధారంగా పేదల సంఖ్య నిర్ధారించడానికి అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతిని కేంద్రానికి ఏమైనా సూచించడం జరిగిందా? Planning Commission is fixing the Lakshmana Rekha. ఆ లక్ష్మణ రేఖ లో వారికి ఉన్న ప్యారామీటర్స్ ప్రకారం ఈ విధంగానే ఇవ్వాలంటే, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు ఇస్తున్నారని చాలా పేపర్స్‌లో చదవడం జరిగింది. దీని వల్ల చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉంది. ఈ సమస్యపైన ప్రత్యేకంగా ఈ టెర్గెటెడ్ విధానాన్ని, ఈనాడు పిడిఎస్. లో మనం అవలంభిస్తున్నాము. The segregation of B.P.L. Families and at the same time - మన విధానాన్ని ప్లానింగ్ కమీషన్‌కి చెపితే తప్ప మనకు వచ్చే పి.డి.ఎస్. కానీ, రూరల్ పావర్టీ ఎలివియేషన్ ప్రోగ్రామ్, సెంట్రల్ గవర్నమెంట్ అమౌంట్స్ సాంక్షన్ కావాలి.

MR.SPEAKER: Yes, you have made that point earlier.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు నాకంటే ఎక్కువగా బ్రహ్మాండమైన స్టడీ చేశారు. ఆయన ప్రశ్నవేసి, ఆయనే సమాధానం కూడా చెప్పారు. I am thankful to him for enlightening the entire House on the issue of N.S.S. నార్మల్‌గా కేంద్ర ప్రభుత్వం వారు ఏదైతే ఈ బి.పి.ఎల్. పర్సంటేజీ నిర్ణయం చేస్తారో that is binding on us.

ఉ.10.50

మన స్టడీస్‌కి , మనం ఏమి స్టడీ చేసుకున్నా దానిని గౌరవ ముఖ్య మంత్రి గారు తప్పనిసరి పరిస్థితులలో మనం ఇక్కడ నుంచి డబ్బు ప్రొవైడ్ చేసుకుని సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్న వాటిని మనం ప్రొటెక్టు చేసుకుంటూ, కాపాడుకుంటూ వస్తున్నారు తప్ప, న్యాయంగా మనం ఒక్కరమే కాదు, చాలా రాష్ట్రాలు దానిని ప్రొటెక్టు చేశాయి. దీనిలో there was a change in the methodology of finding out the statistics. ఛేంజెస్ రావడం వల్ల మొదట్లో ఒక్కొక్క అంశాన్ని పెట్టి, ఒక కన్స్యూమర్ అయిటెమ్సును బట్టి, ఒక రోజు గాని, ఒక వారం గాని, ఒక నెల గానీ, వాటన్నింటిలో సంవత్సరానికి ఒకటి అయినా దానిలో మార్పులు తేవడంలో ఫైనల్‌గా ఎన్ఎస్ఎస్, ప్లానింగ్ కమిషన్ను కు గ్యాప్ వచ్చింది. ఆ తర్వాత ఫైనల్‌గా వారు ఏవైతే

ఫిగర్సు ఇచ్చారో అవి వాస్తవానికి దూరంగా ఉన్న మాట వాస్తవమే. దానిపైన ప్రొటెస్టు చేస్తున్నాము. దానిలో తప్పకుండా కరెక్షన్సు చేయాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగవు. ఎందుకంటే కేవలం నామమాత్రపు బిలో పావర్టీ లైన్ ను సెపరేట్ చేయడం అన్నది కేంద్ర ప్రభుత్వం ఏదైతే అడాప్ట్ చేస్తున్నదో అది they should make it more practical. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేవలం రాయడమే కాదు ప్రొటెస్టు చేయడం జరిగింది. దానిని మేము ఫాలోఅప్ చేసి, భవిష్యత్తులో ఇది రాకుండా చూసుకుంటాము.

## శాఖాపరమైన సర్వేలను, డిజైన్లను కాంట్రాక్టర్లు ఉపయోగించుట

ప్రశ్న నెం.39(6967 )

Sri Nagam Janardhana Reddy, S. Maruthi (Choppadandi), Devineni Uma Maheswara Rao (Nandigama), M. Govinda Reddy (Rayadurg), Ch. Rajeshwar Rao(Siricilla) and P. Keshav -Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a. Whether the contractors have quoted any value for survey, investigations, drawings and designs in the tenders of EPC;
b. The value quoted for each package for investigation and estimates in EPC tenders and the package-wise particulars in the ongoing projects;
c. Whether departmental surveys, designs and drawings are used by the contractors; and
d. If so, ny recoveries are being effected?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a. In EPC Turn key system, a lumpsum amount for the entire job has to be quoted. However, some agencies have opted to quote value for survey, investigations, drawings and designs in the tenders of EPC.
b. The Project wise details of the value quoted for each package for investigation and estimates in EPC tenders are placed on the table of the House. (అనుబంధము-2)
c. No Sir.
d. Does not arise.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ ఇ.పి.సి టర్న్ కీ సిస్టంలో మొత్తం చెప్పి అంతటికీ ఒకే మొత్తాన్ని కోట్ చేయవలసి వుంటుందని చెప్పారు. మరి, అందుకు కొంతమంది ఏకంగా ఈ ఇన్వెస్టిగేషన్ డిజైన్స్, డ్రాయింగ్‌లకు ప్రత్యేకంగా కోట్ చేశారు. ఒకవేళ అలా చేయడం గతంలో వాళ్లకున్న విధానంలో ప్రాజెక్టు టోటల్ విలువలో ఈ ఇన్వెస్టిగేషను గాని, డిజైనింగ్ గాని, డ్రాయింగు గాని, వీటికి ఎంత శాతం కోట్ చేశారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. తర్వాత, ఈ జె.సి.ఆర్. ప్రాజెక్టుకు చొక్కారావు గోదావరి ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.43 కోట్లు పెట్టారు. తర్వాత వారిచ్చిన ఎనెక్జర్ 27లో ఈ మొత్తం కింద కల్వకుర్తి, ఎత్తిపోతల సాగునీటి పథకంలో ఇ.పి.సి.లో టెండర్సు సర్వే దర్యాప్తులు డ్రాయింగ్ లాంటి వాటిని కోట్ చేశారు. ఇవి వాస్తవం కాదు.

' సి ' కి సమాధానం 'నో' అన్నారు. దానిలో ఇప్పుడు కాంట్రాక్టరు శాఖాపరమైన సర్వే డిజైన్లు, డ్రాయింగులు వినియోగించుకుంటున్నారని చెప్పారు. నేను మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఈ ఓపెన్ టెండర్సు ఇ.పి.సి.లో టెండర్సు ఏవైతే పిలిచారో, అసలు పిలిచారా? లిఫ్ట్ ఇరిగేషనుకు మీరేమైనా

డి.పి.ఆర్.లు ప్రిపేర్ చేయించారా? టెండర్లు పిలిచి, మొత్తం సర్వే చేయించి, డి.పి.ఆర్.లు ప్రిపేర్ చేయించారా? మొత్తం కాంట్రాక్టుకు ఖర్చు పెట్టారా? ఎందుకంటే నేను లిఫ్ట్ 1,2,3 కి Powersix Logics కు వాళ్లు కాంట్రాక్టు ఇచ్చారా? డీటెయిల్డు సర్వే చేశారా? దీనికి దాదాపు రూ.60 – 70 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం పేమెంటు చేసింది. అది వాస్తవం కాదా? చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు వీళ్లు ఆ కాంట్రాక్టు లిఫ్ట్ 2 లో కోట్ చేసినపుడు టెక్నికల్ స్కీమ్ పెర్ఫెక్టుగా చేయాలి. ఇవన్నీ డి.పి.ఆర్. 45లో ఫోటో కాపీలు పెట్టారు. టోటల్ సివిల్ వర్క్స్ గాని, ఎలక్ట్రికల్ వర్క్స్ గాని మొత్తం దానిలో ఫోటోస్టాట్ కాపీలే పెట్టారు. వాళ్లు అవన్నీ చూపించుకునే కాడికి వచ్చారు. ఇప్పుడు టెండర్సులో మళ్లీ ఫోటోస్టాట్ కాపీలనే వాడారు. టెం డర్సు ఇచ్చినపుడు బ్రేకప్ షెడ్యూల్ ఎ లో investigation, designs and detailed engineering - eight items were not quoted as per rules and as per tender document conditions. but this tenderer has quoted 9, 10, 11 లో రూ.17 కోట్ల 50 లక్షలేమో ఇన్వెస్టిగేషన్ అండ్ డిజైనింగ్‌కు, డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషను చేశారు. తర్వాత 10 లో సైడ్ ఇన్‌స్టలేషన్ రూ.11 కోట్ల 70 లక్షలు పెట్టారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంటుకు రూ.14 కోట్ల 75 లక్షలు పెట్టారు. ఇది 11వ ఐటెమ్. మళ్లీ 8వ ఐటెమ్‌లో 3 years operation and maintenance of pumping. సేమ్ ప్రాజెక్టు మేనేజ్‌మెంటుకు అప్పుడు రూ.9 కోట్లు పెట్టి, అదనంగా రూ.14.75 కోట్లు చెప్పారు. ఇంతకంటే విచిత్రం ఇ అండ్ ఎం ఎక్విప్‌మెంటుకు రూ.164 కోట్లు కోట్ చేశారు. ఎవరెవరో ఏమేమో మాట్లాడుతున్నారు. దీనిని రివైవ్ చేశారు. అలా చేస్తున్నపుడు చీఫ్ ఇంజనీరు ఏమి రాశాడంటే, "The Agency vide reference 2nd cited above has submitted the revised payment schedule due to the actual cost involved for the various components of above percentage-wise, amount-wise through SE, MG&JL, IP Circle, Mahabubnagar vide 3 reference cited above." అని రివైజ్డ్ పేమెంట్ షెడ్యూల్ రేట్సు రివైజ్ చేశారు. రూ.164 కోట్లు ఉన్నటువంటి ఇ అండ్ ఎం ఎక్విప్‌మెంటుకు రూ.234 కోట్లు రివైజ్ చేశారు. రేట్ ఎలా రివైజ్ చేస్తారు సార్? రూ.164 కోట్లు – అంటే రూ.67 కోట్లు ఎక్కువ. ఈ దోపిడీని ఏ విధంగా అరికడతారు?

ఈ రోజు నేను దీనిని మీకు పంపిస్తున్నాను సార్. I am sending it to the Minister. మినిస్టరు గారిని దీనిని చూసి చెప్పమనండి. ఒకటో రెండో కోట్లు కాదు. రూ.67 కోట్లు అన్నారు. ఇవన్నీ ఏం చేశారు? ఇప్పుడు తగ్గించేరు సార్. ఇన్వెస్టిగేషన్సుకు తగ్గించారు. సైట్ ఇన్‌స్టలేషన్ తగ్గించారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంటుకు తగ్గించారు. ఇదేమైనా టెండర్లా? చెప్పవలసిందిగా మినిస్టరు గారిని కోరుకుంటున్నాను. ఉప ప్రశ్నలకు అవకాశం ఇవ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇ.పి.సి. సిస్టం మీద ప్రశ్న వచ్చింది. ఆ ప్రశ్నలో భాగంగా నేను పాలసీ మేటర్ ఏం జరుగుతోందో సమాధానం చెబుతున్నాను. The Hon'ble Member has every right to ask further details on individual project. దానికి నేను వద్దు అనడం లేదు. రాష్ట్రంలో ఇప్పటికే 210 పైచిలుకు ప్యాకేజీలలో పనులు జరుగుతున్నాయి. వారు స్పెసిఫిక్‌గా కల్వకుర్తి, ఎత్తిపోతల లిఫ్ట్ 1,2,3 – దానిలో వివరాలు కోట్ చేస్తున్నారు. అందులో ఏదో రూ.67 కోట్లు వొరిజినల్ ఎమౌంట్ కంటే ఎక్కువ ఉందని వారంటున్నారు. ఇంత ప్రాధాన్యం కలిగిన అంశానిన వారు స్పెసిఫిక్‌గా అడిగి వుంటే నేను స్పెసిఫిక్‌గా సమాధానం చెబుతాను. ఇది ఇ.పి.సి.కి సంబంధించింది. 210 ప్యాకేజీలలో జరుగుతున్న విధి విధానాల గురించి మాట్లాడుతున్నది. స్పెసిఫిక్‌గా అడిగితే నేను సమాధానం చెబుతాను. బహుశా he is under the wrong notion. డీటెయల్డ్ ప్రాజెక్టు తర్వాత investigation drawings, detailed investigation కి తేడా - detailed project reports are prepared by consultants or by the department itself depending upon the

availability of the time. DEENTLOO detailed project report లో ఏమింటే, those surveys for the detailed project report for preparation are only indicative - No.1. No.2 - It is only for appraising the necessity of projects. No.3 - for establishing technical feasibility. No.4 - For getting the approvals from the concerned Agencies like Government of India or so.
ఉ.11.00

ఇది డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు. డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టుచేసి కన్సల్‌టెంట్‌కి డబ్బు ఇచ్చిన నేపధ్యంలో మీరు కాంట్రాక్టింగ్ ఏజన్సీకి మళ్లీ డబ్బు ఎందుకు ఇస్తున్నారు వాళ్లు ఎందుకు కోట్ చేస్తున్నారు. అది పేమెంటు షెడ్యూల్డు ఎందుకు వుంది అనే ప్రశ్న బహుశ that is what he meant. కాని పని జరగడానికి ముందు డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టులో ఉన్న అంశాలతో మాత్రమే కాకుండా ఇంకా 9 అంశాల మీద ఇన్‌వెస్టుగేషన్ చేయవలసిన అవసరం వుంటుంది. దానికి డ్రాయింగ్ సబ్‌మిట్ చేయవలసిన అవసరం వుంటుంది. అదే విధంగా డిటేల్డు దాంట్లో (1) Detailed investigation for fixing the alignment of canal or location of structures at every 20 meters which is not there in the detail project report. (2) Block levelling at one meter interval contours for distributing the net-work and ayacut marks at closure intervals. (3) Subsoil exploration and geological surveys at closure intervals for dams, tunnes, power houses, canal and conduct systems at closure intervals for the purpose of detailed designing for execution. (4) conducting model status (5) preparation of designs and drawings (6) detailed surveys for availability and adequach of materials - testing materials, samples for suitability (7) detailed surveys for preparation of land plan schedules for the purpose of land acquisition (8) preparation of detailed estimates (9) in addition to the above, for preparation of estimates for pumps, motors and electrical mechanical systems and evaluating economical desings from different manufacturers. ఇన్ని అంశాలు ఇమిడి ఉన్న డిటేల్డు సర్వే ప్రాజెక్టు మొదలు పెట్టే ముందు చేయవలసిన అంశాలకును డిటేల్డు ప్రాజెక్టుకి కన్‌ఫ్యూజన్ వుండవలసిన అవసరం లేదు. డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు ఉన్నంత మాత్రాన ఇన్‌వెస్టుగేషన్ చేయకుండా పనులు మొదలు పెడతారా అనే దాంట్లో సత్యం లేదు. డిటేల్డు ఇన్‌వెస్టుగేషన్ చేయాలి అవసరం, క్లోజర్ ఇంటర్‌వెన్షన్ అవసరం . ఉదాహరణకు గోదావరి ఎత్తిపోతల పథకం మొదటి దశ వారి కాలంలోనే టెండర్సు పిల్చారు. దానికి వ్యాప్కోస్ వారి చేత డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు చేయించినారు. డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు కూడా డబ్బు పేమెంటు చేసినప్పటికీ ఈ ప్రొవిజన్సు క్రింద ఇపిసి సిష్టమ్ for detailed investigation, survey and other things whatever I have mentioned are necessary before starting the work. వారు కన్‌ఫ్యూజన్ వుండకుండా వుంటే ఈ ప్రశ్న పూర్తిగా క్లియర్ అయినట్టు.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని కొద్దిగా కోట్ టెండరు డాక్యుమెంట్సు ఒకసారి ఓపిగా చదువుకోమని చెప్పండి. ఎందుకంటే గవర్నమెంటు ఇచ్చిన టెండరు డాక్యుమెంట్లే. ఇప్పుడు వారు ఇచ్చిన ఆన్సర్లో వున్నది మొట్టమొదటి ఇవి అన్ని కలిపి టెండరు పిలవాలని వున్నది. పార్టు 5లో షెడ్యూల్ ఎ డిస్‌క్రిప్షన్ ఆఫ్ ఐటమ్‌లో క్లియర్‌గా design execution of stage-II pump station of Kalwakurthy Lift Irrigation scheme comprising civil, electro-mechanical, hydro-mechanical, transmission line etc., on EPC basis అని చెప్పి దీంట్లో క్లియర్‌గా after successful completion of project, design and execution of civil works like canal, approach to the tunnel ఇవి అన్నీ మొత్తం డిజైన్ చేసిన తరువాత ఈచ్ ఐటమ్ ఇవ్వమన్నారు. దీంట్లో 8 ఐటమ్స్ పెట్టినారు. 8 ఐటమ్స్‌కి రిస్ట్రక్టు చేయాలి. ఏవైనా ఫార్మేట్ లోపల ఈ బ్రేకప్ షెడ్యూల్డు ఇచ్చారు. 8 ఐటమ్స్‌కి మించి 9,10,11, ఐటమ్స్ వేయడానికి వీలులేదు. ఆ నిబంధనలు ఈయొక్క టెండర్ డాక్యుమెంటులో పెట్టినారు. 8 ఐటమ్స్ కాకుండా 9,10,11 అని 44 కోట్ల రూపాయలు డబ్బు ఎట్లాగు మిగులుతుంది కాబట్టి మోటార్లకు కూడా 164కోట్ల రూపాయలు

పెట్టి 231 కోట్ల రూపాయలకు పెంచడం అంటే 67 కోట్ల రూపాయలు మోటార్ల మీద ఎట్లా పెంచినారు చెప్పమంటే, ఏదో ఉపన్యాసం ఇచ్చి సభను తప్పుతోవ పట్టించి దాటిపోవాలని చూస్తున్నారు. కాగితాలను వెరిఫై చేసుకొని నెమ్మదిగా చెప్పమని చెప్పండి లేకపోతే పోస్టుపోను చేయమని చెప్పండి. ఈ క్వొశ్చన్ వారిని మొత్తం చదవుకొని టెండరు డాక్యుమెంటు చదవుకొని రమ్మనండి. లేక పోతే సబ్‌కమిటి వేసి దీనిని క్షుణ్ణంగా పరిశీలిద్దాము. ఇది వందల, వేల కోట్ల రూపాయలు, ఒక్క కల్వకుర్తిలోనే 500 కోట్ల రూపాయలు తగ్గిస్తాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, 210 ప్యాకేజిలు పనులు జరుగుతున్న నేపధ్యంలోపల ఒక్క ప్యాకేజి క్రింద ఎక్కడ ఏదో అయినట్టుగా అగ్రిమెంటు విరుద్దంగా అంకే ఏదో 65 కోట్ల రూపాయలు పెంచినట్లుగా వాళ్లు ఆరోపణలు చేస్తున్నారు. అది కనుక ప్రశ్నిస్తే నేను తప్పనిసరిగా ఇస్తాను.

(అంతరాయం)

ఇందులో దాచడానికి ఏమిలేదు. నన్ను సమధానం చెప్పనీయండి, గవర్నమెంటుది ఏమి తప్పు లేదు. I have this. 210 ప్యాకేజిలకు డిజైన్సు ఇన్‌వెస్టుగేషన్సుకి .......

(అంతరాయం)

ఎలుకతోలు తెచ్చి ఎంత ఎంత ఉతికినా అది ఏదో అంటారు అట్లా వుంది. నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను క్లారిఫై చేయగల్గుతాను. 210 ప్యాకేజిస్ వుండే ప్రాథమిక అంశాలను నేను సమాధానం చెప్పాను. ఇండివిడ్యువల్‌గా ప్రశ్న వేస్తే తప్పనిసరిగా సమాధానం చెబుతాను. ఇందులో ఎటువంటి పొరపాటు లేదు. ఏజన్సీలు కోట్ చేసినా చేయకున్నా డిజైన్ క్రింద ఇన్‌వెస్టుగేషన్‌కి పూర్తి స్థాయిలో పేమెంటు షెడ్యూల్డులో ప్రస్తుతం అవలంబిస్తున్న విధానంవల్ల 2 ½ శాతం మేరకు పేమెంట్సు జరుగుతావుంటాయి. దానికి సమాధానం నేను చెప్పాను. ఏదైనా వుంటే రాసి పంపండి, లేకపోతే నా దగ్గరకు రండి ఖచ్చితంగా మీ అనుమానాలు అన్నిటికి, అసలు అనుమానాలతో వచ్చే వాళ్లు అనుమానం తీర్చడానికి సిద్దంగా ఉన్నాను అండీ, ఎందుకయ్యా స్పెసిఫిక్ క్వొశ్చన్ అడగండి, ఆ ప్రాజెక్టు మీద అడగండి. I am ready to give answer.

డా.ఎన్.జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, నేను క్లియర్‌గా టెక్నికల్ కాంట్రాక్టు సబ్‌మెట్ చేసిన దాంట్లో ఎట్లా వుందో చూడండి. గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లోనే ఆయన సంతకం పెట్టినారు అంటే మనం ఇచ్చిన ఈ డిజైన్సు ఉన్నాయో వాటిని ఆయన సొంతం చేసుకున్నారు. దానికి 17 1/2కోట్ల రూపాయలు పెట్టినారు. ఆరోపణలు అంటున్నారు, ఆరోపణ కాదు. నేను రైట్ టు ఇన్‌ఫర్మేషన్‌లో వేల రూపాయలు చెల్లించి ఈ ఇన్‌ఫర్మేషన్ తీసుకొని ఈ 164 కోట్ల రూపాయలు ఉన్న ఎక్విప్‌మెంటును 231 కోట్ల రూపాయలకు పెంచి అంటే 67 కోట్ల రూపాయాలు పెంచి కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న, ఈ ప్రభుత్వాన్ని చెప్పమంటే ఆరోపణలు చేస్తున్నారు చెబితే అది సరిపోతుందా, దానికి సరిగా సమాధానం చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా,వారి దగ్గర ఉన్న సమాచారం మీకు పంపించమనండి చాలా సంతోషం . 161 కోట్ల రూపాయల ఇపిసి ప్యాకేజిలో ఒప్పందం చేసుకున్న దాంట్లో 231 కోట్ల రూపాయలు ఇస్తు న్నట్టుగా ఆరోపణ కాకపోతే నేను ఏమి చెబుతున్నాను, వారు సరిగ్గా చదువుకోకపోతే, మీరు పంపించండి. సాధారణంగా ఎమౌంట్ ఏదైతే వున్నదో ..................

(అంతరాయం)

వాళ్లకి సమాధానం అక్కరలేదా? ఇపిసి కాంట్రాక్టులో ఒప్పుకున్న మొత్తానికి డిటేల్డుగా పేమెంట్ షెడ్యూల్డు తయారు అవుతుంది. ఒప్పందం కంటే ఎక్కువ ఎమౌంటికి డిటేల్డు పేమెంటు షెడ్యూల్డు వుండదు ఇది వాస్తవం .దీనిని వక్రీకరించి, మీ దగ్గర కాగితం ఉన్నది చెబుతున్నారు పంపించండి, నేను దానికి సమాధానం ఇస్తాను.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ఇప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు మీకు తెలుసు, జనరల్ రిప్లయి, మీరు ఇంకా వేరే ఇన్‌ఫర్మేషన్ కావాలంటే మార్గాలు ఉన్నాయి.

ఉ.11.10

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, వారిని క్లారిఫై చేసుకోమనండి. నేను రైట్ టు ఇన్ఫర్మేషన్‌క్రింద తీసు కున్న సమాచారాన్ని, వాస్తవాలను సభ దృష్టికి తీసుకువచ్చాను. ఈనాడు ఒకేసారి రూ.67 కోట్లు మోటార్స్‌కు పెంచితే ఆ విషయాన్ని మేము ప్రశ్నిస్తే మేము ఆరోపణలు చేస్తున్నామంటూ మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రంలో అవినీతిని మంత్రిగారు పూర్తిగా ప్రోత్సహిస్తున్నారు. ఇ.పి.సి.పైన చర్చ పెట్టమనండి, ప్రభుత్వ బండారం మొత్తం బయటపెడతాము. చేస్తున్నది జలయజ్ఞమా లేక ధనయజ్ఞమా అనేది నిరూపించటా నికి సిద్ధంగా ఉన్నాము. దమ్ముంటే చర్చ పెట్టమని చెబుతున్నాము. ప్రొటెస్ట్ చేస్తూ మేమ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ సభ్యులు నిరసనగా సభనుండి వాకౌట్ చేశారు)

SRI PONNALA LAKSHMAIAH: Sir, I want to clarify on the protest and at the same time I want to go on record by saying that గొడవచేసేవారికి ఎట్లాగూ అర్ధంకాదు, వారికి వినా లని కూడా లేదు. సమాధానం రాబట్టటానికి చాలామంది సభ్యులు ఇక్కడ ఉన్నారు, వారికి నేను సమాధానం చెబుతాను. 210 ప్యాకేజ్‌లలో జరుగుతున్న పనుల వివరాలు, ఏవిధంగా చేస్తున్నామనే దానిపై చాలా డీటె యిల్డ్‌గా జవాబు చెప్పాను. ఒక ప్యాకేజ్‌లో ఇలా జరిగిందని, చర్చ కావాలని అంటున్నారు. చర్చ జరగక ముందే, అనుమానాలు తీరకముందే ఆరోపణలు చేస్తూ ప్రొటెస్ట్‌చేస్తూ పోవటం ఏరకంగా భావ్యం? ప్రతిపక్షాల వారు ఇటువంటి వాదనలు చేస్తున్నారనే ఉద్దేశ్యంతోనే మొట్టమొదటిసారి ప్రతి ప్రాజెక్ట్‌వద్ద మరియు అసెంబ్లీలో కూడా చర్చలు జరిపాము. అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేశాము, మీడియాలో చర్చ చేశాము. అయినప్ప టికీ ఇంకా చర్చలు కావాలని అంటున్నారు. వారు పంపించిన విషయాలకు నేను సమాధానం చెబుతానని చెప్పిన తరువాత చర్చించకముందే ఆరోపణలుచేసి వాకౌట్‌చేయటం బాధాకరం. ఇది కేవలం జలయజ్ఞం ఆపటానికి చేసే ప్రయత్నం తప్ప సమాధానాలు రాబట్టటానికి, ప్రాజెక్ట్‌లు పూర్తికావటానికి చేసే ప్రయత్నం కాదని చెబుతున్నాను.

## <u>జీరో అవర్</u>

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి: అధ్యక్షా, నిన్న ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు నా నియోజకవర్గం చేర్యాలలోని నర్మెట్ట మండలం, మచ్చుపహాడ్ గ్రామంలోగల వెంకటేశ్వరస్వామి గుట్ట దేవాలయానికి దర్శనం నిమిత్తం వెళ్లటం జరిగింది. ఈ ఆలయం పెద్ద గుట్ట మీద ఉన్నది. సెక్యూరిటీని దృ ష్టిలో ఉంచుకుని ఈ విషయాన్ని ముందుగానే స్థానిక ఎస్.ఐ., సి.ఐ.లకు తెలియచేయటం జరిగింది.

మేము అక్కడకు వెళ్లేప్పటికి నలుగురు కానిస్టేబుల్స్, ఒక ఎ.ఎస్.ఐ. అక్కడ ఉన్నారు. అందరం కలసి పైకి వెళ్లి దర్శనం చేసుకుని క్రిందికి వచ్చేప్పుడు మధ్యలో ఒక పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే ప్రక్కకు చూసేప్పటికి ఎ.ఎస్.ఐ.గారి చేతిలోని రివాల్వర్ పేలిందని అక్కడ ఉన్న వారందరూ అల్లరి చేయటం జరిగింది. నా ప్రక్కకు ఒక ఫీట్ దూరంలోనే ఎ.ఎస్.ఐ.గారు ఉన్నారు. అతని చేతిలోని రివాల్వర్ పేలింది. నా ప్రక్కనే ఉన్నటువంటి స్థానిక జడ్.పి.టి.సి. అయిన పద్మ కుమారుడు రాజశేఖర్‌యొక్క మోచేతినుండి గుండు దూసుకుపోయి అతనికి పెద్ద గాయం అవ్వటం జరిగింది. అక్కడ ఉన్న ప్రజలందరూ వెంటనే ఎ.ఎస్.ఐ.ని నిలదీశారు. అతను త్రాగిన మత్తులో ఉన్నాడు. ఆ మత్తులో అతనికి ఏమీ తెలియటంలేదు. వెంటనే నావద్ద ఉన్న సెక్యూరిటి గార్డ్స్ చాకచక్యంగా ఎ.ఎస్.ఐ. వద్ద ఉన్నటువంటి రివాల్వర్ తీసుకుని దానిని తరువాత పేలకుండా చేశారు. ముందుగానే ప్రోగ్రామ్ వివరాలు చెప్పినప్పటికీ స్థానిక ఎస్.ఐ., సి.ఐ.లు సరైన సెక్యూరిటి ఎరేంజ్‌మెంట్స్ చేయలేదు. వెంటనే గాయపడిన బాలుడిని నిమ్స్‌కు తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేశాము. ఆ బాలుడు ఎమర్జన్సీ వార్డ్‌లో ఉన్నాడు. అతను ఎస్.టి. బాలుడు. చాలా తీవ్రమైన గాయాలు అయ్యాయి కాబట్టి హాస్పటల్‌లో 10 రోజులు ఉండాలన్నారు. సెక్యూరిటి ఎరేంజ్‌మెంట్స్ సరిగా లేవు. వచ్చినవారు కూడా త్రాగి రావటం జరిగింది. సెక్యూరిటి ఎరేంజ్‌మెంట్స్ సరిగా లేవు కాబట్టి ఈ విషయంలో చర్య తీసుకోవాలి. ఎ.ఎస్.ఐ. త్రాగిన మైకంలో వచ్చి తన చేతిలో ఉన్నటువంటి రివాల్వర్ పేలటానికి బాధ్యుడయ్యారు కాబట్టి ఎంక్వైరీచేసి అతనిపై సీరియస్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన బాలుడు ఎస్.టి. కాబట్టి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందచేయాలని కోరుతున్నాను. ఎమ్.ఎల్.ఎ.ల సెక్యూరిటిగురించి జిల్లా అధికారులకు సూచనలు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: నోట్ చేసుకున్నాను, సంబంధిత మినిస్టర్‌గారికి తెలియచేస్తాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్‌లలో నీటి విడుదల మార్చ్ 31వరకు ఉండేట్లు చూసేందుకై సంబంధిత శాఖల సి.ఇ.లకు ఆదేశాలు ఇవ్వాలి. నాగార్జునసాగర్ జోన్-2, జోన్-3లలో కృష్ణాజిల్లాలోని నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరంవంటి చివరి ప్రాంతాల భూములకు నీరందక పంటలు ఎండిపోతున్నాయి. నా నియోజకవర్గంలోని చెవిటికల్లు, కునికినపాడు గ్రామాలలో ప్రత్తి రైతులు చాలామంది ఉన్నారు. నాగార్జునసాగర్ నీరు అందక నిన్న కొణతాలపల్లి అనే గ్రామంలో వెంకట నారాయణ అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణా జిల్లాలోని జోన్-3 పరిధిలో 65వ కిలోమీటర్ వద్ద యు.టి. చీలుకుపోయి సంవత్సరం అయినది. ఆ యు.టి. నిర్మాణం చేయకపోవటంవలన నష్టం జరుగుతోంది. శ్రీశైలంలో 850 అడుగులు, నాగార్జునసాగర్‌లో 550 అడుగులమేర నీటి నిల్వలు ఉన్నాయి. ఈ ప్రభుత్వ అసమర్థతవలన, వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా చేతకాకపోవటంవలన, మంత్రిగారు కనీసం పట్టించుకోకపోవటంవలన నష్టం జరుగుతోంది. మీరు సంబంధిత ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగారిని జోన్-3 పరిధికి పంపించి కృష్ణా జిల్లాలోని నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరంలలోని చివరి పంట భూములకు నీరు అందుతున్నాయో, లేదో పరిశీలించాలి. ఎండిపోయిన పంటపొలాలకు వెంటనే ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇప్పించాలి. డ్యామ్‌లలో నీరు ఉన్నాయి, పొలాలకు నీరు రావటంలేదు. కనుక వెంటనే నష్టపరిహారం అందించాలి. చివరి భూములకు మార్చ్ 31 వరకు నీరందించేట్లు చూడాలి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: నోట్ చేసుకున్నాను, ఇరిగేషన్ మంత్రిగారికి చేరవేయటం జరుగుతుంది.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ఇటీవల కాలంలో మా నియోజకవర్గ పరిధిలో నాగార్జునసాగర్ ఎడమకాల్వకు జర్రిపోతులగూడెం అనే గ్రామంవద్ద సడన్‌గా గండిపడింది. ఆ వరదకు మూడు, నాలుగు వందల ఎకరాల పొలం ఆ వరదకు కొట్టుకుపోవటం జరిగింది. ఆ భూములలో ఇసుకమేట బాగా చేరటం జరిగింది. ఒక్కొక్క ఎకరానికి రూ.20,000 ఖర్చుపెట్టినప్పటికీ పేరుకుపోయిన ఆ ఇసుకమేటను తీయటానికి అవకాశం లేకుండా ఉన్నది. అంతేకాకుండా గ్రామాలలో ఉన్న రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొన్ని ఇళ్లు కూలిపోయాయి. స్వయంగా గౌరవ మేజర్ ఇరిగేషన్ మంత్రివర్యులు, హోం మినిస్టర్ గారు వచ్చి ఆ పరిస్థితిని చూడటం జరిగింది. అక్కడ ఉన్న ప్రజలు, రైతులందరూ వారియొక్క ఇబ్బందులను వారి దృష్టికి తీసుకురావటం జరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకూ నష్టపరిహారం ఇవ్వలేదు. ఆ రోడ్లు రిపెయిర్ చేయటానికి నిధులు ఇవ్వలేదు. ఇళ్లు కోల్పోయినవారికి ఐ.ఎ.వై. క్రింద ఇళ్లు మంజూరుచేయలేదు. వారందరూ ఎదురు చూస్తున్నారు. వారందరూ ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నష్టపరిహారం ఇప్పించి రైతాంగాన్ని ఆదుకోవాలి. రోడ్లను కూడా తక్షణమే రిపెయిర్ చేయించాలి.

పులిచింతల ప్రాజెక్ట్ పనులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. పులిచింతలక్రింద నిర్వాసితులైన రైతాంగానికి, ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదు. ప్రాజెక్ట్ పనులు పూర్తవుతున్నాయి. అక్కడ ఉన్న ప్రజలకు, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం ఇవ్వకుండా ప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తిచేస్తున్నారు, ఇదేమిటండీ అని అక్కడ ఉన్న ప్రజలందరూ అడుగుతున్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావటం జరిగింది. ఇచ్చే నష్టపరిహారమే తక్కువగా ఉన్నది. అది కూడా వెంటనే ఇవ్వకపోతే ప్రజలు చాలా నష్టపోతారు. ం

నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో లస్కర్లు, సిబ్బంది లేరు. దానివల్ల పదేపదే కష్టమౌతున్నది. మంత్రిగారు స్వయంగా వచ్చి చూసిన సమస్య, ఇప్పటివరకు పరిష్కరింపబడలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. వెంటనే చేపట్టేట్లు చూస్తాము.

ఉ.11.20

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్: అధ్యక్షా, ఇది రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ గారికి సంబంధించినది........ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధించిన సమస్య..... అక్కడ గ్రామీణ స్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు రు. 1200 నెలసరి వేతనం చెల్లిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఇ.ఒ.లకు నెలకు ఆరు వేల రూపాయలు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు నెలకు నాలుగు వేల రూపాయలొ చొప్పున చెల్లిస్తున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలో తిరిగి పని చేయటం వీరికి చాలా ఇబ్బందికరంగా ఉంది. అదే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే లేబర్స్‌రోజుకి రు. 80కి తగ్గకుండా దినసరి కూలీలుగా పని చేస్తున్నారు. అంటే వారికి నెలసరి వేతనంగా రు. 2400 వస్తుంది. ఆ విధంగా చూస్తే ఫీల్డ్ అసిస్టెంట్లకు రోజుకు రు. 40 చొప్పున వస్తున్నది. పైగా వారికి ఉద్యోగ భద్రత లేదు. అధికారుల నుంచి, ప్రజాప్రతినిధుల నుంచి వారు అనేకమైన ఒత్తిడులను ఎదుర్కొంటున్నారు. ఎవరికి కోపం వచ్చినా వారిని తొలగించేవిధంగా చర్యలు

చేపడుతున్నారు. దానితొ పాటు వారు పనిచేసే హేమ్‌లెట్స్‌కి పోవాలంటే చాలా సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సివుంటుంది. అందుకని వారికి ఒక సైకిల్ ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. అదేవిధంగా ప్రతిసారి జరిగే సమావేశాల కొరకు వారు మండల హెడ్‌క్వార్టర్‌కు, జిల్లా హెడ్‌క్వార్టర్‌కు అటెండ్ కావలసివుంటుంది. వారికిచ్చే రు. 1200లతో ఆ సమావేశాలకు వెళ్లటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందువల్లవారు ఆయా సమావేశాలకు వెళ్లినప్పుడు టి.ఎ. చెల్లించాలని అడుగుతున్నారు. దానితో పాటు వారు పనిచేసేటప్పుడు ఏదైనా ప్రమాదానికి గురయితే వారికి బీమా సౌకర్యం కల్పించాల్సిన అవసరమున్నది. అందుకనే వారికి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానితో పాటు వారు పని చేస్తున్న గ్రామపంచాయతి పరిధిలో వారికి కనీసం కూర్చోవటానికి కుర్చీ కాని, రాసుకోవటానికి టేబుల్ కాని లేవు. కాబట్టి వారికి గ్రామపంచాయతి కార్యాలయాలలో ఒక టేబుల్, ఒక కుర్చీ మరియు రికార్డ్స్ భద్రపరచుకోవటానికి ఒక బీరువా ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. మరీ ముఖ్యంగా వారికి ప్రస్తుతం చెల్లిస్తున్న నెలసరి వేతనం రు. 1200లతో వారు అవినీతికి పాల్పడే అవకాశమున్నది కాబట్టి గ్రామీణ స్థాయిలోని గ్రాస్‌రూట్స్‌లో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రు. 2400 ల కనీస వేతనం చెల్లించే ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కారం కొరకు వెంటనే చర్యలు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సమాచారం చేరవేయటం జరుగుతుంది.

جناب ممتاز احمد خان۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر توانائی کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ یاقوت پورہ اور چندرائن گٹہ میں کئی برسوں سے الکٹرسٹی کا Low Voltage ہورہاہے۔ اس مسئلہ کو حل کرنے کیلئے وہاں پر ایک الکٹرسٹی سب اسٹیشن قائم کرنے کیلئے ہمارا مطالبہ رہاتھا۔ اس کے لئے مسلسل کوشش کرتے ہوئے گورنمنٹ سے زمین حاصل کی گئی ہے۔ اس زمین پر لینڈ گرابروں کا قبضہ تھا۔ اس زمین کیلئے کلکٹر حیدرآباد سے نمائندگی کرتے ہوئے اُن سے NOC بھی حاصل کی گئی۔ لیکن اس سب اسٹیشن کا کام شروع نہیں ہوا۔ یہ زمین حاصل کرکے چھ' سات مہینوں کا عرصہ ہوچکاہے۔ میں وزیر توانائی سے درخواست کرتا ہوں کہ فوری اس الکٹرسٹی سب اسٹیشن کا کام شروع کروایا جائے تاکہ Low Voltage کا مسئلہ ختم ہوجائے۔ Low Voltage کی وجہ سے غریب لوگوں کو کافی نقصان ہوچکاہے۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر توانائی سے یہ کہنا چاہتاہوں کہ اولڈ سٹی میں جو لوگ برقی کے بقایاجات ادا کرنے ہیں اُن کو معاف کردیا جائے تو بہتر ہوگا۔

جناب محمد فرید الدین ۔ معزز رکن اسمبلی نے جو شکایت کی ہے اُس کو نوٹ کرلیا گیا ہے۔ متعلقہ منسٹر صاحب سے کہہ کر کارروائی کی جائے گی۔

---

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, రైతులు పండించిన అనేకమైన పంటలకు ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. ఈ రాష్ట్రంలో పసుపు పండించిన రైతులకు కాని, మిగతా ఉత్పత్తులు పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రమైన

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రాష్ట్రంలో వినియోగదారునికి, ఉత్పత్తి చేసిన రైతుకు మధ్య దళారుల వ్యవస్థ పెరుగుతూ వస్తున్నది. రైతు ఉత్పత్తి చేసిన పత్తికి తక్కువ ధర లభిస్తున్నది. కాని గుడ్డకు ఎక్కువ ధర ఉంది. వేరుసెనగ రైతుకు తక్కువ ధర వస్తున్నది. కాని వేరుసెనగ నూనెకు మాత్రం ఎక్కువ ధర ఉన్నది. ధాన్యం ఉత్పత్తి చేసిన రైతుకు తక్కువ ధర లభిస్తున్నది. కాని బియ్యం ధర మాత్రం చాలా ఎక్కువగా ఉన్నది. అదేవిధంగా చెరుకు రైతుకు తక్కువ ధర లభిస్తుండగా చక్కెర ధర మాత్రం ఎక్కువగా ఉంటున్నది. పసుపు పంటకు ధర చూస్తే చాలా తక్కువగా ఉన్నది. పసుపు ఉత్పత్తి మొత్తం మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేదానిలో ఆంధ్ర ప్రదేశ్‌లో 50 శాతం ఉత్పత్తి అవుతుంది. అందులో 40 శాతం వరకు మీ నిజామాబాద్ జిల్లలోనే ఉత్పత్తి అవుతుంది. ఈ పసుపు పంటకు గిట్టుబాటు ధరల విషయంలో గత పదిహేను, నెల రోజులుగా మేము అనేక మంది అధికారులను కలిశాము. మంత్రులను కలిశాము. అదేవిధంగా మొక్కజొన్న విషయంలో కాని, టమాటల విషయంలో కాని సరియైన గిట్టుబాటు ధరలు లభించడం లేదు. ఈ రోజు టమాట రైతుకు తక్కువ ధర వస్తున్నది. కాని టమాట సాస్ కొంటే ఎక్కువ ధర ఉన్నది. అదేవిధంగా పాప్‌కార్న్ కొన్నా, పేలాలు కొన్నా ఎక్కువ ధర ఉన్నది కాని మొక్క జొన్నలకు గిట్టుబాటు ధరలు లేవు. పసుపు పంట మీ నిజామాబాద్ జిల్లాలో ఎక్కువ పండిస్తున్నారు కాబట్టి మీరు విశేషాధికారాలను ఉపయోగించి ఈ పసుపు పంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి చెప్పటం జరుగుతుంది.

SRI KOMIREDDY RAMULU (Metpally ): Mr. Speaker, Sir, there is a scheme called "Dabba Drinking Water" which is being implemented in all the 13 Assembly Constituencies in Karimnagar District with the matching grant being given by the State Government. During the course of the DDRC meeting, a marathon discussion was also held regading the implementation of the said scheme in the district. For its proper implementation, through you, Mr. Speaker, Sir, I request this Government to kindly make necessary budgetary allocations. Further, equally important is the house sites. On par with the drinking water scheme, house sites should also be given top priority in the budget. Thank you for giving me this opportunity.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగువిధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.రామచంద్రా రెడ్డి (పీలేరు): అధ్యక్షా, ఇది ఫారెస్ట్ మినిస్టర్ గారికి సంబంధించిన సమస్య. మా జిల్లాలో పర్యాటక ప్రాంతంగా చాలా ప్రసిద్ధి గాంచిన సిద్దేశ్వర స్వామి దేవాలయం ఉంది. ఇక్కడికి చాలా మంది భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా శివరాత్రికి లక్షలాదిమంది రావటం జరుగుతుంది. అలాంటి చోట వైల్డ్ లైఫ్‌కి సంబంధించిన అధికారులు సరిగా స్పందించకపోవటం వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయి. ప్రతి శివరాత్రికి అక్కడున్న వాటర్‌ఫాల్స్‌లో స్నానానికి పోయిన భక్తులు డ్రౌన్ అయి చనిపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఈ సంవత్సరం కూడా ఇద్దరు భక్తులు ప్రమాదవశాత్తూ కాలుజారి క్రిందపడి చనిపోవటం జరిగింది. భక్తులు పడిపోకుండా అక్కడ హేండ్ రెయిల్స్ ఉన్నాయి. అవన్నీ కూడా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు చేశారు. ఆ హేండ్ రెయిల్స్ అన్నీ రిపేర్ చేయించాల్సిన అవసరమున్నది. లాస్టియర్ కూడా ఇదే బడ్జెట్ సెషన్‌లో గత శివరాత్రి పండుగ సందర్భంలో జరిగిన ప్రమాదం గురించి ఇదే జీరో అవర్‌లోనే నేను మీ ద్వారా మంత్రి గారి దృష్టికి

తీసుకురావటం జరిగింది. కాని అక్కడ ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు వారు ఈ అడవి మాది, బస్సులు ఎట్లా ఆపుతారని చెప్పి చాలా గంటలపాటు బస్సులను నిలిపివేసి అక్కడికి వచ్చిన భక్తులకు చాలా ఇబ్బందులు కలిగించటం జరిగింది. భక్తులకు ఇబ్బందులు కలిగించి న ఆ ఫారెస్టు డిపార్ట్‌మెంటు అధికారుల మీద ప్రభుత్వం తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకుంటే కనుక కనీసం వచ్చే సంవత్సరంనుంచి అయినా భక్తులు శివరాత్రి పండుగ రోజున చనిపోకుండా చూసే అవకాశముంటుంది. దీని మీద అశ్రద్ధ చేసింది ప్రభుత్వం అనే భావన ప్రజల్లో రాకూడదని, దీని మీద తక్షణమే స్పందించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తక్షణమే దాని మీద తగు చర్య తీసుకుంటాము.

డా. సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట): అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం జయప్రదంగా నడుస్తున్నది. నా విన్నపం ఏమంటే గిరిజన ప్రాంతాల్లో, ఏజన్సీ ప్రాంతాల్లో నడుస్తున్న హైస్కూల్స్‌లో కాని, జూనియర్ కాలేజీలలో కాని అక్కడ చదువుకుంటున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చాలా వరకు ఆకలితో వుండి తరగతి గదులను మధ్యలో వదిలిపెడుతున్నారు కాబట్టి ఈ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినట్లయితే బాగుంటుందని అక్కడి ప్రజలందరూ కోరుతున్నారు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే గిరిజన ప్రాంతాల్లో ని ఏజెన్సీ ప్రాంతాల్లోనిహైస్కూల్స్ మరియు జూనియర్ కాలేజీలలోని విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినట్లయితే బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా చదువుకోవటానికి అవకాశముంటుంది కాబట్టి మీ ద్వారా నేను మంత్రి వర్యులను కేరేదేమంటే గిరిజన ప్రాంతాల్లోని, ఏజెన్సీ ప్రాంతాలోని హైస్కూల్స్ మరియు జూనియర్ కాలేజీలలోని విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనద పథకం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నోట్ చేసుకోవటం జరిగింది. దాని గురించి ఇప్పటికే సాధ్యాసాధ్యాలను పరిశీలించటం జరిగింది. త్వరలోనే ఏ నిర్ణయమూ తీసుకోవటం జరుగుతుంది.
ఉ 11.30

## అర్జీ సమర్పణ

(సభ్యులు శ్రీ ఎ . గోవింద నాయక్ తాను సమర్పించబోతున్న పిటిషన్ గురించి చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు.)

మిస్టర్ స్పీకర్ : గోవింద నాయక్‌గారూ, పిటిషన్ ఇప్పుడు మీరు ప్రజెంట్ చేయవచ్చు . కాని పిటిషన్స్ ప్రజెంట్ చేయడానికి ఒక పద్ధతి ఉంటుంది, కొన్ని రెగ్యులేషన్స్ ఉంటాయి. వాటి ప్రకారం చేయండి, మీ పిటిషన్‌కు సంబంధించి ఒక స్మాల్ మెన్షన్ చేయండి, మెన్షన్ చేసి పిటిషన్‌ను పంపించండి.

శ్రీ ఎ . గోవింద నాయక్ (ఖానాపూర్) : స్పీకర్ సార్, మీరు చెప్పిన రెగ్యులేషన్స్ ప్రకారమే పంపిస్తున్నాను. మొత్తం రాయలసీమ జిల్లాల్లోనే, రాయలసీమ రీజియన్‌లోనే గిరిజన జాతికి చెందిన ఒక్క ఎంపీ గాని, ఒక్క ఎంఎల్‌ఏ గాని లేని కారణంగా ఆ ప్రాంతంలోని గిరిజనులకు సంబంధించిన ఇష్యూస్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకపోవడానికి వీలు కావడం లేదు. దయచేసి.. (ఈ దశలో మైక్ కట్ అయింది.)

మిష్టర్ స్పీకర్ : మీరు ఆ పిటిషన్‌ను నాకు పంపించండి . You cannot make a speech. You are only sending a petition.

(పిటిషన్‌ను గౌరవ సభాపతి కి సమర్పించారు. )

The Honourable Members may kindly make a note now. గౌరవ సభ్యులందరికీ పోయిన సెషన్‌లో ల్యాప్‌ట్యాప్ కంప్యూటర్స్ ఇవ్వడం జరిగింది. వాటిలో మీకు ఉపయోగపడే సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం తరపున లోడ్ చేసి ఇవ్వడం జరుగుతుంది. ల్యాప్‌ట్యాప్ కంప్యూటర్స్ ఫంక్షనింగ్‌ను మీరు ఇంకా పూర్తి స్థాయిలో అవగాహనపరచుకోవడానికి ఎల్లుండి అంటే 21 వ తారీఖు నుంచి ఇక్కడ ఒక అవగాహనా కార్యక్రమం ప్రారంభిస్తున్నాం . దయచేసి మీ ల్యాప్‌ట్యాప్ కంప్యూటర్స్‌ను తీసుకొచ్చి , ఆ కార్యక్రమంలో పాలు పంచుకుంటే మీరు పూర్తి అవగాహన పొందడానికి అవకాశం వుంటుంది. మీ కన్వీనియంట్ టైమింగ్స్ ప్రకారమే ఈ కార్యక్రమం ఉంటుంది. ఆ షెడ్యూల్స్ మీకు తెలియజేయడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులందరికీ, మీమీ నియోజకవర్గం పేరు మీద ఇ-మెయిల్ అడ్రస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ అడ్రసుల వివరాలన్నీ కూడా 21 తేదీన ప్రారంభమయ్యే మీటింగులో తెలియజేయడం జరుగుతుంది. Now, tea break for about twenty minutes.

(The House then adjourned at 11.33 a.m. for twenty minutes. )

కాంగ్రెసు సభ్యులు చప్పట్లు కొట్టారు.

(పేజి నెం .1 పేరా నెం .2)

శ్రీ ఇ.దయాకర్ రావుః స్కాలర్‌షిప్స్ పెంచాలి.

(పేజి నెం .4 పేరా నెం .6)

టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.

(పేజి నెం .4 పేరా నెం .7)

శ్రీ పి. కేశవ్ః మందులు లేవు, డాక్టర్లు లేరు.

శ్రీ ఇ. దయాకర్‌రావుః స్వంత అభివృద్ధికి ఎంత?

(పేజి నెం .5 పేరా నెం .7)

శ్రీ పి. సుజాతః సంక్షేమం ఎక్కడ?

(పేజి నెం .6 పేరా నెం .8)

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః పేరు ఇందిరమ్మ

(పేజి నెం .6 పేరా నెం .9)

శ్రీ ఇ. దయాకర్‌రావుః ఆహా, ఆహా ఏమి వ్రాశారు?

(పేజి నెం .7 పేరా నెం .9)

శ్రీ ఇ. దయాకర్‌రావుః కాంగ్రెసు సంక్షేమం, ప్రజలకు సంక్షోభం అనే బ్యానర్‌ను సభలో ప్రదర్శించారు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః తినండి, తినండి.

(పేజి నెం .7పేరా నెం .10)

భూయజ్ఞం కాదు, వై.ఎస్.భూకబ్జా యజ్ఞం ఇది అనే బ్యానర్‌ను శ్రీ ఇ. దయాకర్‌రావు సభలో ప్రదర్శించారు.

(పేజి నెం .8 పేరా నెం .11)

టిడిపి సభ్యులు విద్యార్థులకు ఉపకార వేతనాలు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు అని నినాదాలు చేశారు.

(పేజి నెం .8 పేరా నెం .12)

శ్రీ నోముల నర్సింహయ్యః అసలు లేవు.

(పేజి నెం .9 పేరా నెం .12)

శ్రీ డి. నరేంద్ర కుమార్ః చాలా ఎక్కువ ఇచ్చారు. రోశయ్యగారిది అంకెలగారడి.

(పేజి నెం .10 పేరా నెం .14)

శ్రీ ఇ.దయాకర్ రావుః ఆంధ్ర ప్రదేశ్‌ది ఏమి ర్యాంక్?

శ్రీ నోముల నర్సింహయ్యః ఏమి సాధించారు?

(పేజి నెం .10 పేరా నెం .15)

శ్రీ ఇ. దయాకర్‌రావుః రిబేట్ ఎక్కడ భరించింది?

(పేజి నెం .11 పేరా నెం .17)

శ్రీ కె. అచ్చన్నాయుడుః గ్రామాలలో విద్యుత్ లేదు.

(పేజి నెం .12 పేరా నెం .18)

జలయజ్ఞం కాదు, ధన యజ్ఞం అని టిడిపి సభ్యులు కేకలు వేశారు.

(పేజి నెం .12 పేరా నెం .19)

డా. నాగం జనార్ధన్ రెడ్డిః రు.67 కోట్లు 67 పైసలలాగా తిన్నాడు.

(పేజి నెం .13 పేరా నెం .19)

శ్రీ ఇ.దయాకర్‌రావుః తోటపల్లి వాగు, గుండ్లకమ్మ కొట్టుకుపోతున్నాయి.

(పేజి నెం .13పేరా నెం .20)

శ్రీ ఇ. దయాకర్‌రావుః ఎక్కడ?

(పేజి నెం .14 పేరా నెం .21)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః రోడ్లు అన్నీ మీరే వేశారా?

శ్రీమతి పి.సుజాతః ఎక్కడండీ?

(పేజి నెం .16 పేరా నెం .25)

శ్రీ డి. నరేంద్రకుమార్ః దోపిడి సార్.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః బీదవాడికి తిండిలేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః రు.50కోట్లంట.

(పేజి నెం .17 పేరా నెం .26)

శ్రీ ఇ.దయాకర్‌రావుః హాస్టల్సులో తిండిలేదు.

ఈ దశలో కాంగ్రెసు సభ్యులు అది గతంలో ఇప్పుడు కాదు అని అన్నారు.

శ్రీమతి పి. సుజాతః ఎక్కడ పెట్టారు?

(పేజి నెం .19 పేరా నెం .28)

శ్రీ ఇ.దయాకర్‌రావుః లాఠీఛార్జి చేయండి.

(పేజి నెం .20 పేరా నెం .29)

శ్రీ ఇ. దయాకర్‌రావుః మెదక్‌లో పెట్టాలి, మెదక్‌లో భూములున్నాయి కొంతమందికి.

(పేజి నెం .20 పేరా నెం .30)

శ్రీ పి. కేశవ్ః ఎక్కడో చూపించండి.

(పేజి నెం .21 పేరా నెం .31)

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః పేదలకు భారం కాదు, మీ వైద్యం ఎలా ఉంది.

(పేజి నెం .21 పేరా నెం .32)

శ్రీ కె. సుబ్బారాయుడుః ఎక్కడున్నాయి?

(పేజి నెం .22 పేరా నెం .33)

డా. ఎన్.జనార్ధన్ రెడ్డిః అది మీరుండగా సాధ్యం కాదు. అది ఎవరికైనా ఇవ్వండి.

(పేజి నెం .23 పేరా నెం .34)

శ్రీ నోముల నర్సింహయ్యః అందుకే కార్డ్సును తెచ్చింది.

(పేజి నెం .23 పేరా నెం .35)

శ్రీ ఇ. దయాకర్‌రావుః మీరు అక్కడే డబ్బు తీసుకోవచ్చు. మీరు ఒకటే చోట డబ్బులు తీసుకోవచ్చు.

(పేజి నెం .24 పేరా నెం .35)

శ్రీ ఇ.దయాకర్‌రావుః కొండన్న, నీకు ఏమి ఉపయోగపడదే. బాగుపడేవారు బాగుపడ్డారు.

శ్రీ పి. కేశవ్ః ఫ్యాబ్‌సిటీ కాదు, ఫాల్స్ సిటీ. రియల్ ఎస్టేట్.

ఈ దశలో టిడిపి సభ్యులు వోక్స్ వేగన్ అని కేకలు వేశారు.

ఈ దశలో కాంగ్రెసు సభ్యుల చప్పట్లు.

(పేజి నెం .24 పేరా నెం .36)

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః చాలామంచిది సర్.

శ్రీ కె.అచ్చన్నాయుడుః దోపిడి

(పేజి నెం .25 పేరా నెం .38)

శ్రీ కె.సుబ్బారాయుడుః ఎక్కడ సర్?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః రోశయ్య బడ్జెట్ జీరో పర్సెంట్, బిగ్ జీరో పర్సెంట్.

శ్రీ ఇ. దయాకర్ రావుః పులిబెందుల తప్ప ఎక్కడా రోడ్డు లేదు.

(పేజి నెం .26 పేరా నెం .40)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః రోశయ్యగారూ దగ్గు తున్నారు కదా నీళ్లు త్రాగండి.

శ్రీ కె. రోశయ్యః అవసరం అయినప్పుడు నేను నీళ్లు త్రాగుతాను. కావలసి వస్తే మిమ్మల్ని నీళ్లు త్రాగిస్తాను.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః మీరు ఏమి త్రాగిస్తారో కాని, ప్రజలకు మీటర్లు పెట్టి నీళ్లు త్రాగిస్తున్నారు.

(పేజి నెం .27 పేరా నెం .41)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః బస్సు డిపోలు బంద్ చేసి విమానాలు పెంచండి.

శ్రీ పి. కేశవ్ః ఎర్రబస్సులు బంద్‌చేశారు.

(పేజి నెం .27 పేరా నెం .42)

శ్రీ కె.సుబ్బారాయుడుః మీకు చేతకాదు. గ్యాస్‌కొడుతున్నారు. గ్యాస్ తేవడం చేతవ్వలేదు.

(పేజి నెం .28 పేరా నెం .43)

శ్రీ నోముల నర్సింహయ్యః మనం కోతలలోనే ఉన్నాము.

(పేజి నెం .28 పేరా నెం .44)

శ్రీ ఇ. దయాకర్‌రావుః ఎక్కడ?

(పేజి నెం .29 పేరా నెం .45)

ఈ దశలో కాంగ్రెసు సభ్యుల చప్పట్లు.

(పేజి నెం .31 పేరా నెం .50)

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on Wednesday, the 21st February, 2007)

(The House then adjourned at 12.55 pm to meet again at 8.30 a.m. on Wednesday the 21st February, 2007)